Dept. of Information and Public Relations, Hyd. A.P.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 279 * హైద్రాబాదు 24—10—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

102233

ఇండియాసన్నద్ధతసరైనదే:అమెరికారాయబారి

బొంబాయి, అక్టో 23: చైనాదండయాత్ర పేరుచెప్పి పరిస్థితుల్ని వినియోగించుకోడంకాదనీ భారతదేశం తనబలాలను పెంపొందించుకోడం నిజంగా సరైన పనిఅనీ అమెరికా రాయబారి చెస్టర్ బోల్టు నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో తెలిపాడు. అమెరికానుండి ముస్తుందెట్టి సైనిక సహాయం లభిస్తుందో చెప్పజాలనంటూ ఆయన అందుకై నిరంతర సమాలోచనలు జరుగుతున్నాయన్నాడు. బొకారో కర్మాగారం ప్రారంభోత్సవరంగంలో పర్వడుతున్నందువల్ల కాక దానికై 520 మిలియన్ డాలర్ల అమెరికా సహాయం కావలసి వచ్చినందున ఓపలేకనే సహాయ కృషి విఫలించినట్లు బోల్టు అన్నాడు.

ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ తప్పదని శ్రీ చ్యవన్ నిర్ధారణ

భావి తరాలకు రక్ష ఐక్యరాజ్య సమితి

రాష్ట్రపతి డా॥రాధాకృష్ణ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 23

"ఐక్యరాజ్యసమితిని శాసనాధికారాలు కలదిగా కార్యనిర్వహణాధికారాలు కలదిగా, పోలీసు విధులు నిర్వహించేదిగా మనం చూడగలగాలి. యుద్ధోన్మాదంనుంచి భావితరాలను మనము కాపాడగలగటానికి అదిఒక్కటే మార్గం. ఈమహత్తరాశయాన్ని ఏదో దూరపు కలగా మాత్రం మనం పరిగణించరాదు. ఇది అత్యంతావశ్యకం" అని ఐక్యరాజ్యసమితి 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమ సందేశంలో పేర్కొనారు.

సమితి కార్యకలాపాలూ, ప్రయోజనం, ఆయేటికాయేడు విస్పష్ట మవుతున్నాయనీ క్యూబా, పశ్చిమ ఇరియన్, కాంగో సమస్యల పరిష్కారంలో సమితి యెంతో ప్రయోజనాత్మకమయిన పాత్ర నిర్వహించిందనీ అయితే, ప్రచ్ఛన్న యుద్ధం నుంచి పుట్టిన ఆగ్రహావేశాలవల్లా, ఒత్తిడుల వల్లా, దీనికృషికి కొంతవరకూ అంతరాయం కలిగిందని రాష్ట్రపతి ఈ రాత్రి తమ రేడియో ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రపంచ శాంతికీ, శ్రేయస్సుకీ, ఈ నాడున్నన్ని మహత్తర అవకాశాలు మానవ చరిత్రలో ముందెన్నడూ లేవని కూడా ఆయన పేర్కొన్నారు.

వలస రాజ్యాధిపత్యంనుంచి విమోచన, జాతి విచక్షణా నిర్మూలన, అవకాశాలు తక్కువై వెనుకబడివున్న దేశాల ఆర్థికాభివృద్ధి ఇవి- సాధించినా డే సుస్థిరమయిన ప్రపంచ శాంతి, భద్రతా సిద్ధిస్తుందనీ కూడా ఆయన స్పష్టం చేశారు. పరాధీన దేశాలు శాంతియుత పద్ధతులలో స్వాతంత్ర్యం సముపార్జించుకోడానికి వీలు కలిగించే ఒక యంత్రాంగాన్ని ఐక్యరాజ్యసమితి యేర్పాటు చేయాలని రాష్ట్రపతి సూచించారు.

ఉప్పెనవంటి ఒక బ్రహ్మాండమైన తిరుగుబాటు లేకుండా చేసుకోవాలంటే దక్షిణాఫ్రికా తన విధానాలను సవరించుకోవలసి వుందనీ దక్షిణ వియట్నాంలో కేథలిక్ మతస్తులకీ బౌద్ధులకూమధ్య సంఘర్షణద్వారా అత్యధికజనానికి జరుగుతున్న హింసాకాండ ప్రాథమిక మానవ హక్కులకే ధిక్కారం వంటిదనీ పేర్కొంటూ డా॥రాధాకృష్ణ ఈ విషయాలు త్వరలోనే అంతం కాగలవని ఆశిస్తున్నానన్నారు. పేదరికంలోనూ, ఆకలితోనూ అలమటిస్తున్న దేశాలున్నంతకాలం దౌర్జన్యపూర్వకమైన సంక్షోభాలకు అవకాశం వుంటూనే వుంటుంది. కాబట్టి ప్రపంచంలో అనేక ప్రాంతాలలో మానవ జీవన పరిస్థితులు మెరుగుపరిచే మహత్తర కృషిని నిర్వహిస్తున్న సమితినీ దాని ప్రత్యేక సంస్థలనీ బలపరచటమే మన విధిగా భావించాలని ఆయన ఉద్బోధించారు.

"మనిషి ఈనాడు ఎదుర్కొంటున్న గొప్పసవాలు-మనిషే. "అంతా నిర్మలమే. నేనొక్కడినే మబ్బులలో" అన్నాడు ప్రసిద్ధ చైనా తత్వవేత్త లావోట్జ్. మన బుద్ధి వికసిస్తున్న కొద్దీ మన ప్రవర్తన మన బుద్ధికి తగట్టుగా వుండాలి. ఇందుకు మానవ స్వభావాన్ని కేవలం అర్థంచేసుకున్నంత మాత్రాన సరిపోదు. నైతికభావ పరిణామం కూడా కావాలి. మానవ జాతి అనేది కేవలం ఒక వ్యవస్థ కాదు. అది ఒక జీవాత్మ. మానవుని స్వేచ్ఛా ప్రతిష్ఠల నించి వేరు చేయనలవికాని ఆధ్యాత్మిక విలువలతో అంతర్గతంగా బంధించబడివున్న ఒక జీవకణం" అని రాష్ట్రపతి ఉద్బోధించారు.

సమితి:భారత్

జాగరితమైన ఆసియా, ఆఫ్రికాలలోని దేశాలకు చిహ్నంగా భారతదేశం ఐక్యరాజ్యసమితితో దీర్ఘకాలముగా వ్యవహరిస్తున్నది. సమితి ఆవిర్భవించినప్పటినుంచీ, శాంతి అభ్యుదయాల సాధనకు భారతదేశం కృషి చేస్తూనే వుంది.

న్యూయార్కులో 1946 అక్టోబరులో ఐక్యరాజ్యసమితి తొలి సమావేశం జరిగేనాటికి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా పూర్తిగా భారతీయ మంత్రులతో కూడిన మంత్రివర్గం భారతదేశాన్ని పరిపాలిస్తున్నది. ఆ మధ్యాంతర ప్రభుత్వం ఏర్పడిన మరుసంవత్సరమే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. సిసలైన భారత ప్రతినిధి వర్గం సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరైంది.

ఆ తొలి రోజులలో ఐక్యరాజ్య సమితిలో భారతదేశం స్థానం అతివిశిష్టమైనది. సమితిలో భారతదేశం అనుసరించవలసిన విధానాలు, నిర్వహించవలసిన పాత్ర ఆ తొలి సమావేశంలోనే రూపొందించబడ్డాయి. భారతదేశం యొక్క స్వతంత్రవాదికి అందరూ జేజేలు కొట్టి విశేష గౌరవంతో అలరించారు. వలసరాజ్య శృంఖలాలను తెంచుకుని సర్వస్వతంత్ర దేశంగా అవతరించిన భారతదేశం, ఆసియాలోనూ తర్వాత ఆఫ్రికాలోను విదేశ పాలనకింద వున్న దేశాలలో స్వాతంత్ర్యోద్యమాలు వెల్లివిరియడానికి మార్గదర్శకమైంది. వలస పరిపాలన కింద మిగిలివున్న దేశాల స్వాతంత్ర్యం కొనం భారతదేశం సమితిలో గట్టిగా కృషిచేసింది. భారతదేశం చేసిన కృషి అంతటితో ఆగలేదు మానవుల హక్కులకోసం, ప్రాథమిక స్వేచ్ఛకోసం, భారతదేశం సమితిలో విశేషంగా కృషి చేసింది.

(చివరి పేజీ చూడుడు)

నూతనపి.ఆర్.ఓగా శ్రీమండ్లయి పేరుసూచన

భారత సుప్రీం కోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడిన శ్రీ గజేంద్రగడకర్.

మాస్కోలో నేపాల్ ప్రధానికి స్వాగతం

మాస్కో, అక్టో 23

భిన్నభిన్న సాంఘిక విధానాలున్నప్పటికీ శాంతియుత సహజీవనానికి భంగం ఉండబోదనే సిద్ధాంతంఋజువు కావడానికి రష్యా-నేపాల్‌ల సంబంధాలు నిదర్శనమని నేడు రష్యా ప్రధాని కృశ్చేవ్ నేపాల్ ప్రధాని డా॥ తులసీ గిరికి స్వాగతమిస్తూ అన్నారు.

నేపాల్ ప్రధాని డా॥ తులసీ గిరి సతీసమేతంగా అధికార పర్యటనకై నేడిక్కడికిరాగానే విమానాశ్రయములో ఘనస్వాగతం ఇవ్వబడింది. ఉభయదేశాల జాతీయ గీతాలాపనతో డా॥ తులసీగిరికి గౌరవవందనం సమర్పించబడింది.

డా॥ తులసీగిరి జవాబిస్తూ నేపాల్ ప్రజలు నేపాల్ రాజు మహేంద్ర తన ద్వారా రష్యా ప్రజలకూ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి వెల్లడి

ప్రదేశ్ అధ్యక్షులెవరైనా సరేనని ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టో 23

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి వాయిదాపడిన ఎన్నికలను పర్యవేక్షించే బాధ్యతను శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి కోరికపై స్వీకరించిన కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై.బి. చ్యవన్ ఎన్నికలు పోటీలేకుండా జరిగే అవకాశాలులేవని కాంగ్రెసు కార్యవర్గానికి నివేదించారు. కాగా ఎన్నికలు జరిపించడమే గత్యంతరమని శ్రీ చ్యవన్ సూచించారట. దానిపై కాంగ్రెసు కార్యవర్గం అన్ని విషయాలూ శ్రీ చ్యవన్ నిర్ణయానికి వదిలింది.

మాజీ కేంద్రహోంమంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి నేడీ సమాచారాన్ని కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ప్రదేశ్ రిటర్నింగ్ అధికారిగా నియమింపబడిన శ్రీ తులసీదాస్ జాధవ్‌ను తొలగించాలని తీర్మానించిన పరిస్థితులన్నింటినీ సమీక్షించి శ్రీ చ్యవన్ ఒక సీనియర్ కాంగ్రెసు ముఖ్యుని ఆంధ్రప్రదేశ్ రిటర్నింగ్ అధికారిగా నియమించదలిచినట్లుతెలుపుతూ మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌రాయ్ మండ్లాయి పేరును కార్యవర్గానికి సూచించారు. శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఈ విషయంకూడా పేర్కొంటూ తాను ఎన్నికలను వ్యతిరేకించబోననీ కాని ఎన్నికలు విద్వేషాలకు దారితీయకుండాజరిగిపోవాలనే తాను అభిలషిస్తానని అన్నారు. ఎన్నికలు సాధ్యమైనంతవరకూ వివాదాస్పదం కాకుండా శాంతియుతంగా జరిగేట్లు చూడవలసిందని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తలను అభ్యర్థించారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎవరెన్నికైనాసరే తానుహృదయపూర్వకంగా సహకరిస్తానని ఎవరి ఎన్నికకూతానేమీ అభ్యంతర పెట్టనని ఒకసారి ఎన్నికలు జరిగితే వివాదాలన్నీ ఆ తర్వాతమటుమాయం కాగలవనీ అన్నారు.

శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి, మంత్రులంతా ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవాలనీ యిందుకయి నెలకు కనీసం ఒక్కరోజయినా యెట్టిని బంధనలూ లేకుండా ప్రజలు రావించి వారి కష్టనష్టాలు విని అసలు సమస్యల ఆనుపానులు ప్రజల దృష్ట్యా కూడా అవగాహనచేసుకోవాలనీ నేడు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సూచన చేశారు.

తమ తప్పులను తాము గ్రహించి ఒప్పుకోడంవల్ల గౌరవం పెరుగుతుందే గాని తరగదంటూ శ్రీలాల్ బహద్దర్ ఒకసారి ప్రధాని శ్రీ నెహ్రూయేతన తప్పిదాన్ని ఒప్పుకున్న సంఘటనను వెల్లడించారు. శ్రీమాన్ రాజాజీ అలహాబాద్ వచ్చినప్పుడు ఆయన ముస్లిములకు స్వయం నిర్ణయాధికార సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నందువల్ల హిందూ మహాసభవారు నల్లజండాల ప్రదర్శనం ఏర్పాటు చేశారు. అప్పుడు శ్రీమాన్ రాజాజీ వెంట ఉన్న శ్రీ నెహ్రూ జనంలోకి దూకి కోపంగా నల్లజండాలు లాగుకొని చించి పారేశారు. గాంధీ వంటి అహింసా సత్యవ్రతశీలి శిష్యుడయి శ్రీ నెహ్రూ ఇలా కోపోద్రిక్తతను ప్రదర్శించి నందుకు మరునాడు పత్రికలో లేఖావళి శీర్షికక్రింద హిందూ మహాసభా నాయకుడు శ్రీ నెహ్రూను విమర్శించారు. మరునాడు శ్రీ కె.డి. మాలవీయ శ్రీ నెహ్రూ చర్యను సమర్థిస్తూ వ్రాశారు. మూడోనాడు శ్రీ నెహ్రూ స్వయంగా తన తప్పిదాన్ని ఒప్పుకుంటూ లేఖ వ్రాయడం అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేసిందని శ్రీ లాల్ బహద్దరు శాస్త్రి పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో భారీ వర్షాలు

రైళ్ళ రాకపోకల్లో ఆలస్యం. విజయవాడ సమీపాన రోడ్డు మునుక

విజయవాడ, అక్టోబరు 23

మద్రాసు రాష్ట్రానికి తగిలిన తుఫాను దెబ్బకు అనుబంధించి ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు దినాలుగా భారీ వర్షాలు కురిసినందున విజయవాడ సమీపాన ఉన్న బుడమేరు పొంగింది. ఇక్కడికి పదిమైళ్ల దూరాన హైద్రాబాద్ - విజయవాడ రోడ్డు నీట మునిగి పోయిన కారణముగా రాకపోకలు కూడా బంధు చేయబడ్డాయి.

ఈ భారీ వర్షాల వల్ల రైళ్లుకూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. హౌరా మద్రాసు మెయిల్ మద్రాసుకు ఉదయం 6గంటలకు చేరుకోవలసినది. మధ్యాహ్నం 2 గంటలకు చేరింది. అలాగే జి. టి. జనతా ఎక్స్‌ప్రెస్‌లు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి.

తెలంగాణాలో నిరక్షరాస్యుల సంఖ్య హెచ్చు

హైద్రాబాద్, అక్టోబరు 23

1961వ సంవత్సరము జనాభా లెక్కల ప్రకారము ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలో కెల్ల హైద్రాబాదు జిల్లాలో మాత్రం అక్షరాస్యుల శాతం అధికముగా ఉన్నట్లు తేలినది.

హైద్రాబాదు జిల్లాలో 35.05 శాతము మంది అక్షరాస్యులు ఉండగా కృష్ణాజిల్లాలో 31.15 పశ్చిమ గోదావరిలో 30.76 గుంటూరులో 27.66, తూర్పు గోదావరిలో 26 శాతం మంది ఉన్నారని తేలినది.

యావత్ రాష్ట్రాన్ని పర్యాలోకిస్తే నగర జనాభాలో 41.78 శాతం అక్షరాస్యులు ఉండగా గ్రామీణ జనాభాలో 16.85శాతము మాత్రమే అక్షరాస్యులు ఉన్నారు.

రాష్ట్రములోకెల్ల ఆదిలాబాద్ జిల్లాలో తక్కువ మంది అక్షరాస్యులు (11.72 శాతము) ఉన్నారు.

ఒక్కహైదరాబాదుజిల్లాను మినహాయిస్తే, తెలంగాణాలో ఇతర జిల్లాలలో అక్షరాస్యుల సంఖ్య చాలా తక్కువ అని తేలినది.

ఇక స్త్రీల విషయములో అక్షరాస్యుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలలో 8.45 శాతము మాత్రమే అక్షరాస్యులుండగా పట్టణ నగరాలలో 29.33 శాతం [illegible] ఉన్నారని తేలినది.

ఐదుగురు రైల్వే గ్యాంగ్ పనివారల మృతి

యర్రుపాలెం, అక్టో 23

రాయనపాడు రైల్వే స్టేషన్‌వద్ద గూడ్సు బండి క్రిందికి వచ్చి ఐదుగురు రైల్వే గ్యాంగ్ పనివారు దుర్మరణం పాలైనారు.

నిన్నటి తుఫాను గాలి వర్షంలో ఒక గూడ్సుబండి వాగెన్ క్రింది ఈ గ్యాంగ్ మెన్‌లు కూర్చొని ఉండగా అకస్మాత్తుగా గూడ్సుబండి నడకసాగించడంతో వీరు చనిపోయారు.

ఈజిప్టుకుపార్లమెంటు

కైరో, అక్టో 23

నవంబరు 15న ఈజిప్టు తన తొలి పార్లమెంటును ఎన్నుకొంటుందనిఅధ్యక్షుడు నాసర్ ప్రకటించారు.

లార్డ్ హ్యూం బిరుదవిసర్జన

లండన్, అక్టో 23

బ్రిటిష్ నూతన ప్రధాని లార్డు హ్యూం తన గౌరవ బిరుదులన్నీ వదులుకుంటూ నేడొక బిరుద విసర్జన పత్రంపై సంతకం చేశాడు. దీనివల్ల ఆయన కామన్స్ సభకు ఎన్నిక కావడానికి అవకాశం ఏర్పడుతుంది.

కామన్స్‌సభకు యెన్నిక కానివ్యక్తి బ్రిటిష్ ప్రధాని పదవికి రాజ్యాంగరీత్యా అనర్హుడుకాబట్టి లార్డుహ్యూం ఈ బిరుద విసర్జన కావించాల్సివచ్చింది.

ఇప్పుడు హ్యూం పేరు సర్ అలెక్ డగ్లస్ హ్యూం అవుతుంది.

కాశ్మీర్ యుద్ధరవిమణ శ్రేణి

ఆజాద్ కాశ్మీర్ ప్రజలు పాటించాల్సిన అవసరంలేదని ఖుర్షీద్ వాదన

రావల్పిండి, అక్టోబరు 23

ఆజాద్ కాశ్మీర్ మరియు భారత కాశ్మీర్‌ల మధ్యగల యుద్ధవిరమణ శ్రేణి తాము గుర్తించలేమని పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షులు కె. హెచ్. ఖుర్షీద్ తెలిపారు.

యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఆజాద్ కాశ్మీరు ప్రజలు చేసుకోలేదని అందువల్ల దారికి ఎరుకట్టుబడి ఉండాల్సిన అవసరంలేదన్నారు. అందువల్ల యుద్ధ విరమణ శ్రేణిని దాటి తమ ప్రజలు స్వేచ్ఛగాపోయి వస్తారన్నారు.

శ్రీ వేమన ఆంధ్ర భాషా నిలయము, [illegible]లో దసరా పండుగ సమావేశము 27వ తేదీ ఆదివారము సాయంత్రము 6 గం॥ నుండి జరుగును.

"హైద్రాబాద్ కేసరి" స్వామీజీకి భక్తి పూర్వక సేవాళి

61వ జన్మ దినోత్సవ సన్మాన సభలో అభినందనాలు

హైదరాబాదు, అక్టోబరు 23

స్టేట్ కాంగ్రెసు ఉద్యమ నిర్మాత, "హైద్రాబాదు కేసరి" స్వామి రామానంద తీర్థ 61వ జన్మదినోత్సవ సభ నేటి సాయంత్రం కేంద్ర మాజీ హోం మంత్రి శ్రీ లాల్ బహద్దరు శాస్త్రి అధ్యక్షతన జరిగినప్పుడు దాదాపు 70 సంస్థలవారుస్వామీజీకి పుష్పోపహారం సమర్పించారు. తొలుత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య స్వామీజీని పూలమాలతో అలంకరించారు, శ్రీ లాల్ బహద్దరు శాస్త్రి శాలువ కప్పారు; రాష్ట్ర మంత్రి శ్రీ పి, వి. నరసింహారావు అభినందన గ్రంథం అందజేశారు.

స్వామీజీ జన్మదినోత్సవ సన్మాన సభ విజయవంతం కావాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, ప్రధాని శ్రీ నెహ్రూ, రాష్ట్రాలగవర్నర్లు, ముఖ్యమంత్రులు శుభసందేశాలు పంపారు.

స్వామీజీ జన్మదినోత్సవ సన్మాన సభలు దేశంగానాబాద్‌లో నవంబరు 6న మహారాష్ట్రులచే, గుల్బర్గాలో నవంబరు 10న కన్నడులచే జరుపబడనున్నాయి. ఉత్సవ సంఘాధ్యక్షులు డా॥ బూర్గుల రామకృష్ణారావు (ఎం. పి.) స్వాగతోపన్యాసమిచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రమందు ఎం. ఏ. పరీక్షలో సర్వప్రథముడుగా ఎన్నికయిన విద్యార్థికి స్వామీ రామానందతీర్థ అభినందన స్వర్ణపతకం ప్రతిష్ఠితమైనదిగా బహూకరించడానికి ఉత్సవసంఘము నిర్ణయించినట్లు మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రకటించారు.

శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ స్వామీజీ చేసిన త్యాగాలాయనకు సహకారసాయపు నివ్వగలవన్నారు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రకి స్వామీజీ క్రింద పనిచేసినవారు అన్ని రాష్ట్రాల్లోనూ అగ్రశ్రేణిలోఉన్నారన్నారు. కమ్యూనిస్టు నాయకుడు మగ్దూం మొహియుద్దీన్ స్వామీజీ సెక్యులరిజాన్ని ప్రబోధించిన నాయకుడన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రకేసరి ఎలా అయ్యారో హైద్రాబాద్ కేసరిగా స్వామీజీ రాణించారన్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసంజీవయ్య మాట్లాడుతూ భాషాప్రయుక్తంగా హైద్రాబాద్ విభజనకు స్వామీజీఎంతో తోడ్పడ్డారన్నారు.

శ్రీ లాల్‌బహద్దరు శాస్త్రి తన అధ్యక్షోపన్యాసంలో ఫ్యూడలిజాన్నీ ధన స్వామ్యాన్నీ ఎదిర్చినిలిచిన స్వామీజీ అధికారదాహం పతనానికి దారితీస్తుందని తన ఉద్యమంద్వారా పాఠం గరిపారన్నారు. రాజకీయ స్వాతంత్ర్యసాధనతో ఉద్యమపు తొలి అధ్యాయము ముగిసి నవసమాజపు నిర్మాణమనే ద్వితీయాధ్యాయం ప్రారంభమైనదని శ్రీ శాస్త్రి ప్రస్తావించారు

స్వామీజీ కృతజ్ఞత లందజేస్తూ హైద్రాబాద్ స్వాతంత్ర్య పోరాటం దేశచరిత్రలో ప్రత్యేకాధ్యాయంగా నిలుస్తుందన్నారు. కామరాజ్ పథకం నిజమయిన సేవాకృషికి అవకాశం కల్పిస్తున్నదన్నారు.

ప్రదేశ్ కార్యదర్శి శ్రీ చొక్కారావు ధన్యవాదా లర్పించారు.

మొరాకో-అల్జీరియా సరిహద్దులలో తిరిగి ఘర్షణ

మొరాకో వర్గాల కథనం

మొరాకోస్, అక్టో 23

రెండు మొరాకో స్థావరాలపై నిన్న ఉదయం అల్జీరియన్ సైనికులు దాడిచేసి సరిహద్దు ఘర్షణను తిరిగి ప్రారంభించాయని మొరాకో వర్గాలు సూచిస్తున్నాయి.

తూర్పు మొరాకోలో తౌజ్‌కు దక్షిణముగా కలహాసిధగోచ్‌పై 150 మంది అల్జీరియన్ సైనికులు దాడి చేశారు. మరో మొరాకో స్థావరము బౌసడాపై గూడా అల్జీరియా సైనికులు దాడి చేశారట. ఈ రెండు గూడా హాస్సిబైదాకు 90 మైళ్ల దూరంలో ఉన్నాయి.

నిజామాబాద్ మున్సిపల్ అధ్యక్షునిపై మళ్లీ అవిశ్వాస తీర్మానం

34గురు సభ్యులకూ 21మంది ప్రతిపాదనపై సంతకాలుచేసి కలెక్టరుకు అందజేశారట

(మా విలేఖరి)

నిజామాబాద్, అక్టో 23

నిజామాబాద్ మున్సిపల్ చెయిర్మన్ శ్రీ కె. వి. గంగాధర్‌పై అవిశ్వాస తీర్మానం తెస్తూ 21 మంది సభ్యుల సంతకాలతో ప్రతిపాదన ఒకటి నేడు జిల్లా కలెక్టరుకు అందజేయబడింది.

నిజామాబాద్ మున్సిపాల్టీలో మొత్తం34మందిసభ్యులున్నారు. శ్రీకె. జనార్దనరెడ్డి, శ్రీ జి. పోశెట్టి నేడు కలెక్టరును కలిసి అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన అందజేశారు. ఈ అవిశ్వాస తీర్మానానికి బలం చేకూరడానికయి నిజామాబాద్ మున్సిపాల్టీ ఉపాధ్యక్షుడు శాసనసభ్యుడునయిన శ్రీహరి నారాయణ, మాజీ మున్సిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. కిషన్‌దాస్‌లు కృషి చేసినట్లు తెలుస్తున్నది. మునుపు రెండు సార్లు శ్రీ గంగాధర్‌పై అవిశ్వాస తీర్మానాలు తేబడినప్పటికీ ఆయన వర్గం ఐక్యంగా ఉండడంవల్ల రాష్ట్ర నాయకుల జోక్యం వల్ల వీగిపోయాయనీ ఈసారి ఆయనవర్గం చీలిపోయిందనీ అభిజ్ఞులంటున్నారు.

శ్రీగంగాధర్ నెలదినాల సెలవుపై ప్రస్తుతం హైద్రాబాద్ వెళ్లారు, ఉపాధ్యక్షుడు శ్రీహరి నారాయణ చెయిర్మన్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య

హైదరాబాద్, అక్టో 23

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య వారందినాల మైసూరు రాష్ట్ర పర్యటన అనంతరం ఈసాయంత్రం గుల్బర్గానుండి నగరానికివచ్చారు. రేపాయన ఢిల్లీ వెళ్తారు.

కార్యదర్శి కార్యాలయం

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది. 23-10-1963

దిగువ అంశముల చర్చించుటకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క నిలిపివేయబడిన సమావేశము దారుషఫా హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 24-10-1963 గురువారం (నేడే) సా॥ 3-00 గం. జరుపబడును.

22-8-63 తేది ఎజెండా నెం. 1 లోని 10 నుండి 60 అంశములు.
27-8-63 తేది ఎజెండా నెం. 2 లోని 62, 63 అంశములు.

(హరిశంకర్)
ఇన్‌ఛార్జి - కార్యదర్శి.

24వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాద్

1 జనవరి నుంచి 10వ ఫిబ్రవరి 1964 వరకు

టెండర్ నోటీస్

తాత్కాలిక విద్యుత్ ఏర్పాట్ల కొరకు (లైసెన్సు కంట్రాక్టర్లు మాత్రమే) హైద్రాబాద్ ముకరంజాహి రోడ్ ఎగ్జిబిషన్ ఆఫీసునుండి రు. 1/- చెల్లించి నిర్ణీత ఫారంలో టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు పంపుటకు ఆఖరు తేది. 20-11-1963 సా॥ 5-00 గం. టెండర్లు అదే రోజు సా॥ 6-00 గం. తెరువబడును.

సోషియల్ సేవక్ సమాజ్ ఎన్నికలు

హైదరాబాదు, అక్టో 23

సోషియల్ సేవక్ సమాజానికి జాతీయ పరిస్థితిగా కార్యక్రమం నడిపించడానికి ఒక "హాడాక్" కమిటీ ఏర్పాటు చేయబడినది. ఈ కిందివారు ఎన్నుకోబడ్డారు:

అధ్యక్షులు సయ్యద్ ఏజాజ్ హుసేన్ సాహెబ్, మంత్రి జి.ఎల్. బాలయ్య, ఆర్గనైజరు సెక్రెటరీ పి. కిషన్‌రావు, పబ్లికు సిటీ సెక్రెటరీ టి. నర్సింగ్‌రావు, కోశాధికారి శ్రీ జి. కన్యయ్య.

మొరాకో రాజును కలువ బెన్ బెల్లా సంసిద్ధత

అల్జీర్స్, అక్టో 23

మొరాకోరాజు హసన్‌ను కలువడానికి అల్జీరియా అధ్యక్షులు బెన్ బెల్లా తమసంసిద్ధతను కనబరచారు. బెన్ బెల్లా హసన్ రాజుతో ఉభయ దేశాల మధ్య ఉత్పన్నమైన సరిహద్దు వివాదాన్ని చర్చించడానికి సిద్ధమేనని ప్రకటించబడింది.

అల్జీరియా విదేశాంగమంత్రి అబ్దుల్ అజీజ్ బౌటెఫ్లిక్ ఈఅంశాన్ని తెల్పుతూ ఇంకా రెండు దేశాల అధిపతుల సమావేశానికి ఒక తేదీగాని సమావేశస్థలం కాని నిర్ణయం కాలేదన్నారు.

నిజామాబాదులో 'సమైక్యతా దినం'

నిజామాబాద్, అక్టో 23

జిల్లాపరిషత్తు జిల్లాప్రజా సంబంధాల కార్యాలయం సంయుక్తాధ్వర్యాన ఆదివారంనాడు నిజామాబాదులో "జాతీయ సమైక్యతాదినోత్సవం" జరిగినది. కలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ అధ్యక్షతన టౌన్‌హాలులో ఒక సభ జరిగింది.

సమైక్యతా సాధనకు జాతీయైక్యత, నిజాయితీ అత్యంతావశ్యకమని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సి. హెచ్. [illegible] రెడ్డి ఈసందర్భంలో అన్నారు. [illegible] ఇత్యాది విభేదా[illegible] సింకియాంగులోని మహ[illegible]యుల మసీదులను, పవిత్ర[illegible]ను విధ్వంసము చేయు[illegible] సరే, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించి తీరాలని అన్నారు. చైనాముప్పు ఇంకా ఉందనీ, అందువల్ల అట్టి సవాల్‌ను ఎదుర్కొనడానికి సన్నద్ధం కావాలని అన్నారు.

"ప్రజా" సంపాదకుడు ఆబిద్ అన్వారీ మాట్లాడుతూ సైనికంగా దేశంపటిష్ఠంకావాలని అన్నారు.

కలెక్టర్ శ్రీ కె. వి. నటరాజన్, జిల్లా ప్రజాసంబంధాల అధికారి శ్రీ సర్దార్ సింగ్ కూడా మాట్లాడారు.

నిజామాబాద్‌లో 'విజయపథం' ప్రదర్శన ప్రారంభం

నిజామాబాద్, అక్టోబరు 23

నిజామాబాదులోని టౌన్‌హాలులో అక్టోబరు 18న "విజయపథం" అను ప్రదర్శనకు మునిసిపల్ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. గంగాధర్ ప్రారంభోత్సవము చేశారు. అక్టోబరు 24 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుంది. ఇంతవరకు 4 వేల మంది ఈ ప్రదర్శనను తిలకించారు. ఈ ప్రదర్శనలో చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికిగాను దేశములో జరుగుతున్న భారీ ప్రయత్నాలు వర్ణించే పటాలూ, చిత్రాలూ ఉంచారు. ప్రణాళికా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధి ఈ ప్రదర్శనలో తెలియజేశారు.

3వ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

పింజోర్, అక్టోబరు 23

పబ్లికు విభాగములో రూ.10కోట్ల యంత్ర పరికరాల ఫ్యాక్టరికి ప్రధాని నెహ్రూ నేడు ప్రారంభోత్సవం చేయడముతో భారతదేశము పారిశ్రామికీకరణలో మరో అడుగుముందుకు వేసినది.

ప్రధానముగా మిల్లింగ్ మరియు గియర్ కట్టింగ్ యంత్రాల ఉత్పత్తి చేసే ఈఫ్యాక్టరీ హిందుస్థాన్ యంత్ర పరికరాల సంస్థ ఏర్పాటు చేస్తున్న మూడవ ఫ్యాక్టరీ.

ఈ ఫ్యాక్టరికి ప్రారంభోత్సవము చేస్తూ ప్రధాని నెహ్రూ పబ్లికు విభాగములోని పరిశ్రమలు సమర్థముగా పనిచేయడం లేదన్నవాదనను ఖండించారు. పబ్లికు విభాగములోని పరిశ్రమలు భాగా పనిచేస్తూనే ఉన్నాయని ప్రయివేటు పరిశ్రమలు మరియు ఇవి గూడా అభివృద్ధి చెందవలసినదేనని అన్నారు.

శోభకృత్‌నామ సం॥ కార్తిక శు॥ షష్ఠి ఉ 8-46 పూ షా రా 12-32 ఉ వ 8-44 మొ: 10-29 వరకు (శాలివాహన శకము: 2-8-1885) 24-10-1963 గురువారము

> "ఏనకలను నాకు నెవ్వరి వానిఁగా నాత్మఁ దలఁతు నన్ను నట్టి వాని నెందు గానఁ గాన యెవ్వరివాఁడను గాన నంగ వలదె మాన నీయ."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 అక్టోబరు 1963

గురు వారము

కమ్యూనిస్టు చైనాలో ముస్లిములు

—(o)—

ఇటీవల అందుతున్న కొన్ని వార్తల ప్రకారము సింకియాంగ్‌లో చైనా కమ్యూనిస్టులు నాజీ పద్ధతులను అవలంబించి విధ్వంసక చర్యలను జరుపుచున్నట్లు తెలియుచున్నది. సింకియాంగు కమ్యూనిస్టు చైనాలోని ఒక సరిహద్దు రాష్ట్రము; యీ రాష్ట్రములోని అత్యధిక ప్రజలు మహమ్మదీయులు. ఇప్పుడు మనకు అందుచున్న వార్తలవలన చైనా కమ్యూనిస్టులు సింకియాంగులోని మహమ్మదీయుల మసీదులను, పవిత్ర స్థలాలను విధ్వంసము చేయుచున్నారని వెల్లడియగుచున్నది. ఇది కేవలము మహమ్మదీయులకు వ్యతిరేకముగా ప్రారంభించిన విధ్వంసక ఉద్యమము కాదు; కమ్యూనిస్టుమతము తప్ప ప్రపంచములో మరియొక మతము ఉండగూడదని చైనా కమ్యూనిస్టుల మూర్ఖ విశ్వాసము. ఈ విశ్వాసమునకు అనుగుణముగా టిబెట్‌ను చైనా కమ్యూనిస్టులు మారణహోమముగా మార్చినారు; టిబెటు ప్రజల చరిత్రను, సంస్కృతిని, మతమును, జీవన విధానమును కసిగట్టి చైనా కమ్యూనిస్టులు నాశనము చేయడానికి ప్రయత్నించుచున్నారు. టిబెట్‌నుండి చైనా కమ్యూనిస్టుల విచ్ఛిన్నకర చర్యలు సింకియాంగుకు యెగబాకినవి. సింకియాంగులో మహమ్మదీయుల మసీదులను, పవిత్ర స్థలాలనే గాక మహమ్మదీయ మతానికి సంబంధించిన అమూల్యమైన గ్రంథ భాండాగారాలను గూడ చైనా కమ్యూనిస్టులు మట్టిపాలు జేయుచున్నారని వార్తలందుచున్నవి. సింకియాంగులో మహమ్మదీయ మతాన్ని సమూలముగా నాశనము చేయడమే చైనా కమ్యూనిస్టుల ఉద్దేశ్యమని మనకు అందిన వివరాల వలన స్పష్టమగుచున్నది.

చైనా కమ్యూనిస్టులు అమలు జరుపుచున్న ఆటవిక చర్యలవలన సింకియాంగు ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి జ్వాలలు రగుల్కొన్నవి. సింకియాంగు ప్రజలు యిటీవల కాలములో పలుపర్యాయాలు చైనా కమ్యూనిస్టు నియంతల నిరంకుశ పాలనకు వ్యతిరేకముగా తిరుగుబాటుచేసినట్లు అనేక వార్తలందినవి. కొద్ది రోజుల క్రిందట చైనా కమ్యూనిస్టులు సింకియాంగులో అణుబాంబు పరీక్షను జరిపినారట; తమ ప్రాంతములో అణ్వస్త్రమును పరీక్షించి వాతావరణమును కలుషితము చేసినందుకు నిరసనగా సింకియాంగు ప్రజలు పెద్ద యెత్తున ఆందోళన జరిపినట్లు తెలిసినది. సింకియాంగు ప్రజల తిరుగుబాటు, ఆందోళన ఫలితముగానే గడచిన అక్టోబరు, నవంబరులో లడక్ మీద చైనా కమ్యూనిస్టుల దురాక్రమణ సన్నగిల్లినట్లు భావించబడినది. చైనా కమ్యూనిస్టులకు, సింకియాంగు ప్రజలకు మధ్య సంఘర్షణ యిప్పుడిప్పుడే రగుల్కొంటున్నది; చైనా కమ్యూనిస్టు నియంతల మీద తిరుగుబాటు చేసిన కొందరు సింకియాంగు ప్రజలు సోవియటు యూనియన్ సరిహద్దులలోనికి వెళ్ళిపోయి శరణ్యమును సంపాదించినారట. ఈ కారణము వలన చైనా కమ్యూనిస్టులు మరింతమండిపడి సింకియాంగులో విచ్చల విడిగా విచ్ఛిన్నకర చర్యలను జరిపి భయోత్పాతము కలిగించుచున్నారు. చైనా కమ్యూనిస్టులు సింకియాంగు మహమ్మదీయులకు వ్యతిరేకముగాజరుపుచున్న రాక్షస చర్యలను భారతీయ ముస్లిం నాయకులు గట్టిగా ఖండించినారు. కాని ఇస్లామాబాదు అని తమ రాజధానికి పేరుపెట్టుకొన్న పాకిస్తాన్ పాలకులు మాత్రము ఇస్లామ్ మత వినాశానికి కంకణము కట్టుకొన్న చైనా కమ్యూనిస్టులతో సరసల్లాపాలు జరుపుచున్నారు.

వరంగల్లులో బస్సుల దుస్థితి

నిన్నటి మా సంపాదకీయములో వరంగల్లు నగరములో నానాటికీ క్షీణించి పోతున్న శాంతి భద్రతలను గురించి వివరించడం జరిగింది. తెలంగాణ ప్రాంతానికి వరంగల్లు ప్రతిబింబము వంటిది; వరంగల్లులోనే పరిస్థితులు అధ్వాన్నముగాఉన్నప్పుడు యిక యితరజిల్లాలసంగతి చెప్పనక్కరలేదు. అవకతవకలలో, అసమర్థతలో వరంగల్లు నగరమునందు పోలీసు శాఖవారితో రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు పోటీ పడుచున్నట్లు తెలియుచున్నది. వరంగల్లు డిపోలో ఉన్న బస్సులు న్యాయానికి వరంగల్లుజిల్లా అవసరాలకు సరిపోవు; అందుకుతోడు వరంగల్లునుండి కొన్ని బస్సులు ఆంధ్రప్రాంతానికి తరలించబడినవి; కొన్నిబస్సులు యెప్పుడూ మరమ్మతు పేరుమీద వర్క్‌షాపునుండి బయటికిరావు. ఇక ఉన్నబస్సులను ఆర్.టి.సి. వారు సమయానికి నడుపరు; ఉదయము తొమ్మిది గంటలకు రావలసిన బస్సు కనీసము మూడుగంటలు ఆలస్యముగానైనా కంటికి కనిపించదు. గంటలకొద్ది ఆలస్యముగా రావడము వలన ప్రొద్దటి నుండి పేరుకపోయిఉన్న లెక్కలేనంత మంది ప్రయాణికులకు యెంతో అసౌకర్యము, ఆయాసము కలుగగలదన్న సంగతిని ఆర్.టి.సి. వారు కలలోనైనా గుర్తించడానికి ప్రయత్నించరు. ఆలస్యము, అసమర్థతతో పాటు ఆర్.టి.సి. వారు అసభ్యతకు సైతము పేరు పొందినారు; యీ విషయములో వరంగల్లు నుండి కొన్ని సంఘటనలు మాదృష్టికి తీసుకొనిరాబడినవి. వరంగల్లులో శాంతిభద్రతలను కాపాడుటతో పాటు బస్సులదుస్థితిని తొలగించడానికి గూడ రాష్ట్ర ప్రభుత్వము సటిష్ఠమైన చర్యలను తీసుకొనగలదని ఆశించుచున్నాము.

కాంగ్రెసులో బూటకపు సభ్యత్వం నిర్మూలన

భువనేశ్వరు కాంగ్రెస్ మహాసభ ఆలోచించగలదని శ్రీలాల్ బహద్దురుశాస్త్రి

హైదరాబాదు, అక్టో 23

కాంగ్రెసులో బూటకపు సభ్యత్వాలకు తావు లేకుండా, క్రియాశీలి సభ్యుల నిజమైన క్రియాశీలి సభ్యులుగా చేయుటకు భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో కాంగ్రెసు నియమావళి సవరించబడుతుందని నేడు కేంద్ర ప్రభుత్వ మాజీ హోంమంత్రి లాల్ బహద్దురుశాస్త్రి తెలిపారు.

కాంగ్రెసుసంస్థలో చురుకుతనాన్ని కలిగించడానికై బూటకపు సభ్యత్వాలకు అవకాశంలేకుండా చేయబడుతుందన్నారు. క్రియాశీలి సభ్యులకు ప్రత్యేకమైనవని అప్పగించబడుతుందన్నారు.

ప్రాథమిక సభ్యులకు ఓటింగ్ హక్కు లేకుండా చేసిన బూటకపు సభ్యత్వానికి ఆస్కారం ఉండదని శ్రీ శాస్త్రి తెలిపారు. లాల్ బహద్దురు శాస్త్రి ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. ఈసమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతవహించారు.

కాంగ్రెసు పార్టీ నిధులకోసం ప్రతి క్రియాశీలి సభ్యుని నుండి సాలుకు రు. 10 నుండి 15 వసూలు చేయడం తగునని శ్రీశాస్త్రిఅన్నారు.

కామరాజ్ పథకం కాంగ్రెసు సంస్థ బాధ్యతలను అది ఏయే అంశాలలో వెనుకబడి ఉన్నది సమీక్షించుకొనుటకు అవకాశాన్ని ఇస్తున్నదన్నారు.

పెకింగ్‌పై ఇండియా విమర్శ

ఐక్యరాజ్యసమితి, అక్టో 23

శాంతియుత సహజీవనం అంటూ పెకింగ్ పైకి వల్లిస్తూ, దురాక్రమణ ధోరణిని అవలంబిస్తున్నదని ప్రకటిస్తూ అల్బేనియాను ఇండియా ప్రతినిధి బి. ఎన్. చక్రవర్తి నిన్ననిత్రంగా విమర్శించినారు.

భారత్ వీర్ నౌక దగ్ధం

మద్రాస్, అక్టోబరు 23

మద్రాసు రేవుకు ఐదుమైళ్లు ఉత్తరాన సముద్రంలో నిప్పంటుకొని మునిగిపోయిన భారత్‌వీర్ అను 7వేల టన్నుల సామాను రవాణా నౌక పూర్తిగా దగ్ధమైనది.

ఈ నౌకలో 48 వందల టన్నుల బొగ్గు 400 టన్నుల కూర్రాడాయిల్ ఉన్నది. దీనిలో నిప్పు రగుల్కొని ఇది మునిగిపోయినప్పుడు దీనిలో సిబ్బంది ఎవరూలేరు. దీనిలోగల 50 మంది నౌకా సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేరారు.

సప్తమ శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

రెండు భారతీయ చిత్రాలు

శాన్‌ఫ్రాన్సిస్కో, అక్టో 23

శాన్‌ఫ్రాన్సిస్కోలో అక్టోబరు 30 నుంచి నవంబరు 12 దాకా జరిగే సప్తమ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి ఇండియా రెండు చలనచిత్రాలు పంపుతుంది.

వీటిలో ఒకటి "లడఖు" అనేడాక్యుమెంటరీ చిత్రం. ఇది ఈస్ట్‌మన్ కలరులో నిర్మించబడింది. లామాల, ఖంపాల జీవితాలను చిత్రిస్తున్నది. రెండవ చిత్రం భారత వార్తా సమీక్షా చిత్రాల పరంపరలో ఒకటి. ఇందులో రాష్ట్రపతి రాధాకృష్ణన్ అమెరికా, బ్రిటనుల యాత్రా విశేషాలు చూపబడినవి.

ఇదివరలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో భారతీయ చిత్రాలు అనేక అవార్డులు గెలుచుకొన్నవి. 1959లో "రాధా, కృష్ణ" అనే చిత్రం ఉత్తమకళా చిత్రంగా ఎన్నికై గోల్డెన్ గేట్ అవార్డు గెల్చుకొన్నది.

1958లో సత్యజిత్‌రాయ్ "అపరాజిత" చిత్రం ద్వారా ఉత్తమ దర్శకుడుగా ఎన్నికైనాడు.

1956లో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన తొలి అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో "పథేర్ పాంచాలి" ఉత్తమ చిత్రంగా ఎన్నికైంది. ఆయేడు కూడ సత్యజిత్‌రాయ్ ఉత్తమ దర్శకుడుగా ఎన్నిక చేయబడ్డాడు.

అమెరికాలో అధికారికంగా గుర్తింపబడిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఈ శాన్‌ఫ్రాన్సిస్కో ఉత్సవమే.

జపాన్ పార్లమెంటు దిగువసభ రద్దు

టోకియో, అక్టోబరు 23

నవంబరు 21 న జనరల్ ఎన్నికల జరిపేందుకు జపాన్ పార్లమెంటు దిగువ సభకు ప్రధాని హయాటా ఇకేడా రద్దుచేశారు.

ప్రసిడెంట్ నాసర్ ప్రతిపాదన

కైరో, అక్టో 23

అల్జీరియా - మొరాకో సరిహద్దు వివాదానికి పరిష్కారాన్ని ఆలోచించుటకై అల్జీరియా, మొరాకో, ట్యూనీషియా, లిబియా దేశాల అధిపతులు తాము ఆహ్వానించామని ప్రసిడెంటు గమాల్ అబ్దుల్ నాసర్ తెలిపారు.

సైన్సును, సాంకేతిక విజ్ఞానాన్ని బాగా గడించాలి

అప్పుడే దేశం ముందడుగు వేయగల్గుతుందని ప్రధాని ఉద్బోధ

చండీఘర్, అక్టోబరు 23

ప్రజలు దారిద్ర్యంపై యుద్ధాన్ని ప్రకటించాలని ఇందుకై సాంకేతిక శాస్త్రీయ విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ప్రధాని నెహ్రూ నేడు కోరారు.

ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి సాంఘిక న్యాయం చాలా ప్రధానమన్నారు వీరు. సాంఘిక ఆర్థిక అసమానత్వాలు ప్రజలకు సాంఘిక న్యాయాన్ని చేకూర్చడంలో అడ్డంకిగా ఉన్నాయి. ఇట్టి అసమానత్వాలు ఎక్కువకాలం కొనసాగడం సహింపరానిది అని ప్రధాని చెప్పారు.

నాల్గు అంతస్తుల పంజాబ్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా ప్రధాని ఉద్బోధించారు. ఈ భవనం రు. 22 లక్షలతో నిర్మింపబడినది. దీనిలో వివిధ విషయాలపై రెండు లక్షల పుస్తకాలున్నాయి. ప్రధాని మీటనొక్కగానే గ్రంథాలయపు తలుపులు తెరచుకున్నాయి. ప్రధానికి వేలాది విద్యార్థులు ఘనమైన స్వాగతమిచ్చారు.

మారుతున్న ప్రపంచంతోపాటు మనం గూడా పురోగమించాలని ప్రధాని దేశ ప్రజలను కోరారు. సైన్సు సాంకేతిక విజ్ఞానం మానవునిలో గొప్ప విప్లవాన్ని తీసుకొనివచ్చాయి. పురోగమిస్తున్న జాతులతో మనం ముందుకుపోవాలంటే సైన్సును సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. విద్యార్థులు ఈ రెండు శాస్త్రాల తుణ్ణంగా అధ్యయనం చేయాలి అని కోరారు.

పంజాబ్ విశ్వవిద్యాలయం పెక్కు ప్రయోగశాలలను వర్క్‌షాపులను నిర్మించింది.

రష్యా విద్యామంత్రితో ప్రేంకిర్పాల్ భేటి

మాస్కో, అక్టో 23

భారతవిద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కిర్పాల్ రష్యా విద్యాశాఖామంత్రితో నిన్న యిక్కడ కలుసుకొని ఉభయదేశాలకు చెందిన విద్యావిషయక పరిశోధకులమధ్య సహకారాన్ని పటిష్ఠము చేసే విషయమై చర్చించారు.

దేశీయ వైద్యవిధానాల అభివృద్ధికి కేంద్రం కృషి

న్యూఢిల్లీ, అక్టోబరు 23

దేశీయ వైద్య విధానాల గురించి 4వ పంచవర్ష ప్రణాళికలో చేర్చే అభివృద్ధి పథకాలను రూపొందించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నెలకొల్పిన పరిశీలక బృందం తొలి సమావేశము ఆరోగ్య ఉపమంత్రి డాక్టరు డి. యస్. రాజు అధ్యక్షత క్రింద జరిగింది.

15 ఏళ్ళ కాలంలో అంటే 1966 నుంచి 81 వరకూ, సాధించదల్చిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఆబృందము ప్రతిపాదనలను రూపొందిస్తుంది. తృతీయ ప్రణాళికా కాలంలో సాధించిన అభివృద్ధిని విమర్శక దృష్టితో పరిశీలిస్తుంది. ఆ అభివృద్ధి కార్యక్రమాలు, వాటి లక్ష్యాలు, వ్యయము, వివిధ దశలు పేర్కొంటూ ఆ బృందం తుది నివేదికను 1964 ఫిబ్రవరి నాటికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు సమర్పిస్తుంది.

ఆయుర్వేదము, సిద్ధ, యునానీ, యోగ, ప్రకృతి వైద్య విధానాలను వేర్వేరుగాపరిశీలించడానికి ఒక్కొక్క ఉపసంఘము చొప్పున మొత్తం 5 ఉపసంఘాలను ఈ బృందం నెలకొల్పింది.

పరిశీలక బృందము మాత్రము పరిశోధనలు, పోస్టుగ్రాడ్యుయేటు వైద్య విద్యలకు సంబంధించిన విషయాలనే పరిశీలిస్తుంది.

ఆయుర్వేద వైద్యపరిశోధనలకు ప్రతి రాష్ట్రములో కనీసము ఒక కళాశాలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదననుకూడ ఆ బృందం పరిశీలిస్తుంది. పరిశోధనలకయ్యే వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

ప్రకృతి వైద్యము విషయములో కొత్త కేంద్రాల స్థాపన, పాత వాటి విస్తరణలకు సంబంధించిన ప్రతిపాదన కూడ పరిశీలనకు రాగలదు. 1964-1965లో వివిధ ప్రకృతి చికిత్సా కేంద్రాలకూ రూ.2,14,000 కేటాయించవల్సి ఉంది. యోగాసనాలద్వారా చేసే చికిత్సల ప్రాశస్త్యాన్ని గురించి ఆనంద్ కమిటీ రూపొందించిన నివేదికనుకూడ ఈ బృందము పరిశీలిస్తుంది.

దేశీయ వైద్య విధానాల అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం యొక్క ఆసక్తిని డా॥ రాజు వివరిస్తూ అందు నిమిత్తమే తొలి ప్రణాళికలో రూ.37.05లక్షలు కేటాయించగా ద్వితీయ ప్రణాళికలో రూ. 100లక్షలు కేటాయించడము జరిగినదనీ, దేశీయ వైద్య విధానాల విషయములో పరిశోధనలు కొనసాగించడానికి ఎంతో అవకాశము ఉన్నదనీ అంతేగాక ఆధునిక వైద్య విధానాలతో దీటుగా ఆవిధానాలను అభివృద్ధి చేయాలనీ అన్నారు.

శ్రీ వి.వి. గిరి సతీమణికి అనారోగ్యం

న్యూఢిల్లీ, అక్టో 23

కేరళ గవర్నరు వి. వి. గిరి సతీమణి శ్రీమతి సరస్వతీబాయి గిరి వ్యాధిగ్రస్తురాలై ఇక్కడివిల్లింగ్‌టన్ నర్సింగ్ హోంలో చేర్పబడినది. శ్రీ గిరి మంగళవారం ఇక్కడికి వచ్చారు. రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ప్రధాని నెహ్రూ నిన్న ఈ నర్సింగ్ హోంకు వెళ్ళి శ్రీమతి గిరిని చూచి వచ్చారు.

లేఖావళి

మల్టిపర్పస్ అగ్రికల్చర్ విద్యార్థుల దుస్థితి

ఆర్యా!

మల్టిపర్పస్ హైస్కూళ్ళలో అగ్రికల్చర్ ఆప్షనల్ తీసుకున్న విద్యార్థులు 12వ తరగతి ఉత్తీర్ణత పొందిన తరువాత ప్రొఫెసనల్ కోర్సుకు వెళ్ళడానికి సరియైన అవకాశాలులేవు. వెటర్నరీ కోర్సు అగ్రికల్చర్ ఆప్షనల్‌లో చదివిన తరువాతకూడ వెటర్నరీకాలేజీలో చేర్చుకోడము లేదు. అగ్రికల్చర్ కాలేజీలోకి 12వ తరగతి, పి. యు. సి., బి. పి. సి. ఆప్షనల్ తీసుకున్నవారిని కలిపి సెలక్టు చేస్తున్నారు. బి. పి. సి. ఆప్షనల్ తీసుకున్నవారు యం.బి.బి.యస్. లో వెటర్నరీలో, డంటల్ సర్జన్‌లో, అగ్రికల్చర్‌లోకూడ అవకాశాలున్నాయి. కాని అగ్రికల్చర్ ఆప్షనల్ తీసుకున్నవారికి ప్రొఫెసనల్ ఈ ఒక్క అగ్రికల్చర్ కాలేజిమాత్రమే.

కావున ఉస్మానియా యూనివర్సిటీవారు అగ్రికల్చర్ ఆప్షనల్ తీసుకున్నవారి భవిష్యత్తు ఆలోచించి అగ్రికల్చర్ కాలేజిలో ప్రత్యేకంగా సీట్లు కేటాయించి మెరిట్ ప్రకారంగాకూడ ప్రత్యేక అవకాశాలిచ్చి ప్రోత్సహించాలని వెటర్నరీ కాలేజిలో కూడ చేర్చుకోడానికి అవకాశాలు కల్పించాలని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

హైదరాబాద్ ఎం.వి.నర్సింహారెడ్డి

కె. బాపురెడ్డి

అడ్డాకుల పంచాయతీ సమితి ప్రగతి

(గోలకొండ పత్రిక విలేఖరి)

అడ్డాకుల, అక్టో 23

వనపర్తి తాలూకాలోని అడ్డాకుల సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి, బి. డి. ఓ. శ్రీ సి. రామమూర్తి కృషివల్ల స్వల్పకాలములోనే అభివృద్ధి సాధించినది.

సాంద్ర వ్యవసాయం

ఈ సమితిలోని కందూరు, పాగాపూరు, గుడిబండ, కాటవరము, పెద్ద మున్గాల్‌చేడ్, చిన్న మున్గాల్‌చేడ్, అడ్డాకుల, కన్మనూరు, బలిదేవపల్లి, తిమ్మాయపల్లి, వెలుటూరు, సోశిపూరు, చిన్నమందడి, చిన్నూరు, వీరాయపల్లి, బలిజేపల్లి, అంకూరు, వెంకటాపూరు, జంగుమాయపల్లి, బుద్దారము, చిమన్‌గుంటపల్లి లో 6859 ఎకరముల సాంద్ర వ్యవసాయము అమలు జరుగుతున్నది.

వసతి

మధ్యాహ్న భోజన వసతి కల్పించబడిన పాఠశాలలగు అడ్డాకుల, పోన్నకల్, వేముల, బస్సాయపల్లి, చౌదరుపల్లి, మనిగిల్ల, బుద్దారము, బలిజిపల్లి, మానాజిపేట, గామాదులలో 880 మంది బీద విద్యార్థులకు మధ్యాహ్న భోజనము సరఫరా చేయబడుచున్నది.

పాఠశాలల భవనాలు

సమితి అయిన తరువాత అంకూరు పీరాయపల్లి, అడ్డాకులలో పాఠశాల భవనాలు నిర్మించబడినవి.

బలిదేవపల్లి, చిన్నమందడి, జంగుమాయపల్లి, సోశిపురం, వేములలో పాఠశాల భవనములు నిర్మించుటకు సమితి ద్వారా మంజూరి ఇవ్వబడినది. త్వరలోపనులుప్రారంభం కానున్నవి.

మంచినీటి వసతులు

సమితి అయిన తరువాత ఈ కింది గ్రామాలు మంచినీటి బావులను త్రవ్వించబడినవి.

బుద్దారం, జీనిగిరాల, బలిదేవపల్లి, పెద్దమున్గాలచెడు, పుప్పరపల్లి, పెద్ద మందడి, పాంరెడ్డిపల్లి, మనిగిల్ల, వెలుటూరు, మానాజిపేట, గుడిబండ, అడ్డాకుల, సూరాయపల్లి.

అప్రోచ్ రోడ్డులు

మేయిన్ రోడ్డునుంచి తమ తమ గ్రామాలకు రోడ్డు మూడవ వంతు కంట్రిబ్యూషన్‌తో వేయించబడినవి. రైతులు తమ భూములు నష్ట పరిహారము లేకుండా ఇచ్చినారు.

వెలుటూరు, బలిదేవపల్లి, వేముల, పొన్నకల్, గుడిబండ, అంకూరు, కందూరు, ఘణాపురం.

మెసర్ కల్యసూర్యనారాయణ ఉస్మాన్ సంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, అక్టోబరు 23
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	59-00 64-00
గుజ్జులు	65-00 66-00
19 నెంబర్లు	56-00 62-00
దొడ్డుబియ్యం	54-00 55--00
బసంగి	5 7-00 56-00
వానకరాములు	57-00 62-00
బంగారు తీగెలు	
గొట్టెబియ్యం	50-00 51-00
24 నెంబర్లు	
ఎస్.కె.కె. బియ్యం	
కొత్త సాంబర్లు	69-00 76-00
పాతసాంబర్లు	69-00 80-00
కుసుమబియ్యం	62-00 64-00
పచ్చజొన్నలు	30-00 32-00
చట్టిజొన్నలు	30-00 37-00
తెల్లజొన్నలు	40-00 47-00
పసుపు	140-00 163-00
కందులుపెద్దవి	65-00 70-00
కందులుచిన్నవి	54-00 60-00
మినుములు	58-00 62-00
పెసలు	49-00 51-00
పెసలు	44-00 49 00
ఉలవలు	29-00 30-00
బెల్లం	95-00 110-00
మిరపకాయలు	175-00 265-00
చింతపండు	45-00 65-00
వుల్లిగడ్డ	20-00 32-00
యెల్లిగడ్డ	80-00 95-00
తెల్లనువ్వులు	80-00 100-00
ఆముదాలు	53-50 59-00
ధనియాలు	60-00 75-00
కుసుమలు	44-00 49-00
ఇలాచిపప్పు-పెద్దది	90-00 113-00
ఇలాచిపప్పు- సం॥కి	70-00 79-00
బిన్నిగోధుమలు	51-00 65-00
శర్బతిగో	52-00 58-00
కందిపప్పు పెద్దది	92-00 93-00
కందిపప్పు చిన్నది	85-00 86-00
సెనగపప్పు	56-00 62-00
మినుపపప్పు	81-00 82-00
పెసరపప్పు	62-00 67-00
పల్లు నూనె 10కిలో	18-50
కల్నిపిండి	26-00
ప్రత్తిగింజలు	34-0 35-00

సహకార చక్కెర ఫ్యాక్టరీలపై గోష్ఠి

శ్రీ ఎస్. డి. మిశ్రా ప్రసంగం

కోయంబత్తూరు, అక్టో 23

చక్కెర ఫ్యాక్టరీలను స్థాపించడంలో సహకార సంఘాలకు ప్రాధాన్యంచూపే ప్రభుత్వ విధానం సమర్థనీయమైనదని కేంద్ర సహకార శాఖ ఉప మంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా నిన్న ఉదయం కోయంబత్తూరులో సహకార చక్కెర ఫ్యాక్టరీల నాల్గవ గోష్ఠిలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

చెరుకువంటి వ్యవసాయోత్పత్తులకుప్రాసెసింగు సౌకర్యాలు కల్పించడంలోనూ, ఉత్పత్తిని పెంపొందించి, తన పంటకు రైతుకు హెచ్చు ధర గిట్టుబాటు అయ్యేటట్లు చూడడంలోనూ సహకార సంఘాలనుమించిన సమర్థమైన సాధనంలేదని ఆయన అన్నారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలను స్థాపించేటప్పుడు వాటి నిర్వహణను గురించి కొందరు భయసందేహాలు వెలిబుచ్చారనీ, కానీ గత అయిదారు సంవత్సరాలలోనూ వాటి నిర్వహణను పరిశీలిస్తే,అట్టి భయసందేహాలకుతావు లేదని తెలుస్తుందనీశ్రీమిశ్రాఅన్నారు

1962-63వ సంవత్సరంలో సహకార రంగంలో 4.7 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది. దేశంలో ఉత్పత్తి అయిన చక్కెరలో యిరి నూటికి 41 వంతులు. సహకార సంఘాలు బాకీలనుకూడా సకాలంలో తీర్చివేస్తున్నాయి. పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ తమకు మంజూరుచేసిన అప్పులను కొన్ని సహకార చక్కెర ఫ్యాక్టరీలు నిర్ణీత కాలానికి ముందుగానే తీర్చిగలిగాయి. ఇది ముదావహమైనవిషయంఅన్నారుశ్రీ మిశ్రా.

చెరుకుపంట పరిశోధనలపట్ల అభివృద్ధి కార్యక్రమాలపట్ల సహకార చక్కెర ఫ్యాక్టరీలు హెచ్చుశ్రద్ధ వహించాలని ఆయన ఉద్బోధించారు.

5 లక్షల మంది చైనీయులకు సైనిక శిక్షణ

తైపె, అక్టో 23

టిబెట్ థింఘూయ్, సికియాంగ్ లలో 5 లక్షల మందికి చైనా పర్వత ప్రాంతాలలో యుద్ధం చేయడానికి శిక్షణ ఇస్తున్నదని కోమిన్ టాంగ్ కేంద్ర వార్తాసంస్థ తెల్పుతున్నది. ఈ ఐదు లక్షల మందిని వాయవ్య మరియు ఉత్తర చైనాల్లో పట్టుకొని వచ్చారట.

శ్రీమతి విజయలక్ష్మి పండిత్

న్యూయార్క్, అక్టోబరు 23

సమితి భారతప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఐక్యఅరబ్ రిపబ్లికు విదేశాంగమంత్రి మహ్మద్ ఫౌజి ప్రస్తుతము ఇక్కడ ఉన్న యుగోస్లావ్ అధ్యక్షులు ప్రసిడెంట్ టిటోను కలిశారు.

"డిమాండ్ల దినం" ప్రదర్శన

తెలంగాణా టీచర్లు, ఎన్. జి. ఓ. లు పాల్గొనడం లేదు

హైదరాబాదు, అక్టో 23

నవంబరు 6న జరుగనున్న "డిమాండ్ల దినం" ప్రదర్శనలలో తెలంగాణా ఎన్. జి. ఓ. లు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడంలేదు అలాగే సచివాలయం సంఘానికి అనుబంధించి ఉన్న ఎన్. జి. ఓ. లు ఈ ప్రదర్శనతో సంబంధం కలిగి ఉండటంలేదు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం (80 వేల సభ్యులు; నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం (40 వేల సభ్యులు; ఈ డిమాండ్ల దినాన్ని నిర్వహిస్తున్నవి. ఆంధ్ర ప్రాంతానికిచెందిన ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనలలో పాల్గొనగలరని భావిస్తున్నారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం అక్టోబరు 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమవివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: త్యాగరాజదేవి కీర్తనలు, 6-55 సూక్తిముక్తావళి: ఖురాన్-ఇ-షెరీఫ్, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గం, 7-30 ఈమని శంకరశాస్త్రి: వీణ, 7-45 కె.ఎమ్. బేగ్; తుమ్రీ, 8-00 అం-వా, 8-15 దేశభక్తిగీతాలు బృందగానం, 8-30 షేక్ హుస్సేన్: క్లారినెట్, 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి 8లే), 1-00 వనితావాణి (జవియవాడ నుండి 8లే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా 7-15 గాంధీపథ్(ఉర్దూ) 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి 8లే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 శక్తిసాధన రూపకము (విజయవాడ నుండి 8లే), 10-00 యశోదా బాయ్: ఖయాల్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైద్రాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

42.02 మీ(7140 కిలోసై)

మ॥ 2-00 వాతావరణ సూచన కదంబం, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రణభేరి మ్రోగింది రూపకం, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 10-00 షేక్ హుస్సేన్: క్లారినెట్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా 6-45 భక్తి రంజని: [హైద్రాబాదు నుండి 8లే], 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 రత్తాడ పాండురంగరాజు, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు [హైదరాబాదు నుండి 8లే], 8-30 హైదరాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము విజయదవమి నాటిక, 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం బావగారికబుర్లు, 7-30 జయభేరిరూపకం (హైద్రాబాదు నుండి 8లే), 7-45 సంగీత కచేరి (మద్రాస్ నుండి 8లే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 స్వరలహరి, 9-30 శక్తిసాధన రూపకము రచన, నిర్వహణ; దిలీప్ కుమార్ సేన్ గుప్త, 10-15 టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

సమైక్యతా దినం:

నీలకంఠ కళా నికేతన్

హైదరాబాదు, అక్టో 23

జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంగా నీలంత కళానికేతనం ఆధ్వర్యాన అలియాబాదులో అక్టోబరు20న ఏర్పాటు చేయబడిన భహిరంగసభకు రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీ వాసుదేవనాయక్ అధ్యక్షత వహించి, ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు.

ప్రారంభములో పండిత్ నరేందర్ జీ ప్రసంగిస్తూ, మన దేశానికి కంచుకోట యైన హిమాలయ ప్రాంతం రణరంగము కాని చోటు అని గర్వపడే వాళ్ళం. కాని చైనా దురాక్రమణతో ప్రశాంత హిమాలయ పాదపద్మాలు యుద్ధ స్థలితంగా, రక్తంతోతడిశాయి. మహా గంభీరమై ధవళ కాంతులతో ఒప్పారెడి హిమనగర శ్రేణులు ఇలా యుద్ధ భూమిగా మారినందుకు దేశంలో వ్యక్తమైన ప్రజా చైతన్యము, జాతీయ సమైక్యత, మన జాతి చరిత్రలోనే ఒక అపూర్వ ఘటనగావుండిపోగలవని అభివర్ణించారు.

ఆ తరువాత డా॥ శ్రీరాం శర్మ మాట్లాడుతూ, చైనా నానా యకుల కుటిల రాజనీతిని సోదాహరణముగా వివరించి, వారి సామ్రాజ్య విస్తరణ దాహాన్ని అరికట్టడానికి మన దేశములోని పౌరులు క్రమశిక్షణను అలవరచుకొని దేశ రక్షణ కృషిలో ప్రభుత్వముతో సహకరించడం సరియైన మార్గమన్నారు.

చైనా దాడి వలన దేశమంతటా పెల్లుబికిన ఉత్సాహాన్ని ఉద్వేగాన్ని మన ప్రభుత్వం పూర్తిగా సమీకరించుకోలేకపోయిందని శ్రీ వందేమాతరం రామచంద్రరావు విమర్శించారు.

శ్రీ బి. వెంకట్ స్వామి ఉపన్యసిస్తూ దేశ రక్షణ కృషిలో ప్రజలకు గల ప్రాముఖ్యతను వివరించారు. కార్యదర్శి శ్రీ ఏ. పుల్లారెడ్డి కృతజ్ఞతాభి వందనల అనంతరం జనగణమన జాతీయ గీతంతో సభ విజయవంతంగా ముగిసింది.

సముద్రంలో చిక్కుకున్న 7 గురు భారతీయులకు రక్షణ

కరాచి, అక్టో 23

ఏడు రోజుల నుండి సముద్రములో చిక్కుకొనిపోయి వచ్చిచేపలపై జీవిస్తున్న ఏడుగురు భారతీయులు రక్షింపబడినారు. అమెరికన్ డిస్ట్రాయరు నౌక "యు. ఎస్. ఎస్. కోన్" కరాచికి సైబుతిగా 80 మైళ్ళ దూరంలో వీరిని కనుగొని రక్షించింది. వీరివెంబడి గల మరో ఐదురుగు గూడా రక్షింపబడినారు. వారిప్పుడు పోర్ బందరులో ఉన్నారు.

కీర్తిశేషులకు కార్పొరేషన్ శ్రద్ధాంజలి

హైదరాబాద్, అక్టోబరు 23

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుతో సహా ముగ్గురు అఖిలభారత నాయకులమృతి పట్ల హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంతాపం తెలియజేసింది.

హౌజింగ్ బోర్డు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ అజీజ్ అహమ్మద్ అకాల మరణంపట్ల సానుతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు.

నాగపూర్ లోని ఇయోత్‌మల్ లో మసీదుకూలి 110 మంది దుర్మరణానికి గురియైనందుకు విచారాన్ని వ్యక్తపరిచింది.

కార్పొరేషన్‌కు చెందిన జంగయ్య అను జవాన్ డ్యూటీలో ఉండగా నే మరణించినందుకు కార్పొరేషన్ శ్రద్ధాంజలి ఘటించినది.

రాష్ట్రానికి, ప్రజానీకానికి అల్లూరి చేసిన సేవలను శ్రీ కె. వి. నరసింహాచార్యులు (కాంగ్రెస్)కొనియాడారు.

సంగారెడ్డిలో నవరాత్రి మహోత్సవాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

సంగారెడ్డి, అక్టో 23

సంగారెడ్డి మాణిక్య ప్రభు మందిరములో దేవీ నవరాత్ర మహోత్సవము మాణిక్య ప్రభు మందిర ఆధ్యాత్మిక మండలి సభ్యులు మరిన్ని శ్రీ పాండురంగరావు అడ్వొకేట్ ప్రోత్సాహము వల్ల నిజాశ్వయుజ శు॥ 1 కలిశప్రతిష్ఠ, నందాదీప ప్రారంభముతో తేది 18-10-63 మొదలు 26-10-63 వరకు ప్రతి దినము ఉదయము 4-30 ప్రభాతభేరి, ఉ॥ 7 నుండి 11 గం॥ ల వరకు అభిషేకం, కుంకుమార్చన షోడశోపచార పూజలు. 18-10-63 నుండి 23-10-63 వరకు సాయంకాల రాత్రి వేళలందు పురాణ, భజన కాలక్షేపము. 24-10-63 సంగీత కార్యక్రమము. 25-10-63 సాహిత్యకార్యక్రమము. 26-10-63 కవితా గోష్ఠి రాత్రి 9 గం॥ లకు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ద్వారా నాటక ప్రదర్శనము జరుప నిశ్చయింపబడి కార్యక్రమము ప్రారంభింప బడినది.

సమితి బడ్జెట్‌కు రష్యా చైనించాల్సిన వాటా

న్యూయార్కు, అక్టోబరు 23

రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలవల్ల తమ ఆర్థిక స్థితి ఇంకా ఇబ్బందికరంగానే ఉన్నదని అందువల్ల సమితి రెగ్యులర్ బడ్జెటుకు తాము ఇవ్వవలసిన వాటాలో కొంత తగ్గించాలని రష్యా నిన్న జనరల్ అసెంబ్లీ బడ్జెట్ కమిటీ సమావేశంలో కోరింది. విదేశీ కరెన్సీని సంపాదించడంలో రష్యా ఇబ్బందుల ఎదుర్కొనవలసి వస్తున్నదని సోవియట్ డెలిగేట్ ఎ. ఎ. రోస్చిన్ తెలిపారు. పాశ్చాత్య రాజ్యాలు తాము ఇతర దేశాలతో జరిపే వాణిజ్యంలో ఇబ్బందుల కల్గిస్తున్నాయన్నారు.

1964 లో సమితి బడ్జెట్ 83 మిలియన్ డాలర్లకై రష్యా ఏడింట ఒకవంతు చెల్లించాల్సి ఉన్నది. సమితి బడ్జెట్‌కు యునైటెడ్ స్టేట్సు ఇతర పాశ్చాత్య రాజ్యాలు చెల్లించవలసిన మొత్తాల తగ్గించడమేకాక రష్యా తదితర సోషలిస్టు దేశాలమీద భారం పెంచబడుతున్నదన్నారు.

మొరాకో సరిహద్దు ప్రాంతంపై అల్జీరియా సైనికుల దాడి

మొరాకో, అక్టో 23

మొరాకో సరిహద్దునగల హాస్సీ బీడియా ప్రాంతంలో అల్జీరియా సైనికులు నిన్న భారీ ఎత్తున దాడి జరిపారని మొరాకో వార్తా సంస్థ పేర్కొన్నది. మొరాకో సైన్యం ఆ దాడిని ప్రతిఘటించినదని ఆ సంస్థ తెలుపుతున్నది.

యు. పి. ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సు

లక్నో, అక్టో 23

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు రిటైర్ అయ్యేవయస్సును 55నుండి 58 సంవత్సరాలవరకు పెంచుతూ యు. పి. మంత్రి మండలి నిర్ణయించింది. నేడు విధానసభలో యు.పి.ముఖ్య మంత్రి శ్రీమతి సుచేతాకృపాలానీ ఈ విషయాన్ని తెలిపారు.

కాంగ్రెస్ 68వ మహాసభ

భువనేశ్వర్, అక్టో 23

కాంగ్రెసు 68వ మహాసభ 1964 జనవరిలో భువనేశ్వరులో జరుగుతుందని ఆహ్వాన సంఘ చైర్‌మెన్ బి. పట్నాయక్ తెలిపారు.

కొండ ప్రాంతాలకు స్వపరిపాలన

వివరణాత్మక విచారణకు పరిశీలక బృందం నియామకం

గౌహతి, అక్టో 23

కొండ ప్రాంతాలకు స్వయం పరిపాలన కల్పించే విషయమై వివరణాత్మక విచారణ జరపడానికిగాను ఆస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఒక పరిశీలక బృందాన్ని నియమించినది. ఈ బృందంలో 9 మంది సభ్యులున్నారు.

కొండ ప్రాంత ప్రజల కోరికలకు సంబంధించిన అన్ని కాగితాలను, స్వయం పాలన కలిగించాలన్న ప్రతిపాదనపై ఈ బృందం పరిశీలిస్తుంది. పక్షం రోజుల ఈ బృందం తన నివేదికను ఏ. పి. సి. సి. కి సమర్పిస్తుంది.

ఏ. పి. సి. సి. ఈ నివేదికను పరిశీలించి ప్రభుత్వానికి అందజేస్తుంది.

ముఖ్యమంత్రిఆర్థిక-మంత్రి ఢిల్లీపయనం

హైద్రాబాదు, అక్టో 23

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నవంబరు ఒకటవ తేదీన ఇక్కడినుండి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళుతారు. అక్కడి నుంచి వారు ఏ.ఐ.సి.సి.సమావేశంలో పాల్గొనడానికి గాను జయపూర్ వెళ్లుతారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా నవంబరు ఒకటవ తేదీన ఢిల్లీకి వెళ్ళి, అక్కడినుండి జయపూరు వెళ్ళుతారు.

డాక్టర్ల సలహాపై జాగ్రత్తతో

కండ్ల జోళ్ళు

తయారు చేయబడియున్నవి.



అందమైన ఫ్రేములతోగల అధునాతన స్టాకు ఇప్పుడే వచ్చినది.

హార్డీ అండ్ కంపెనీ

124 మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ ఫోన్ : 73116

ప్లాట్ అండ్ బిల్డింగ్స్ అమ్మకమునకు కావలెను

గ్రామ్స్ : "కంబల్" ఫోన్ : 34738

గ్రేటర్ హైద్రాబాద్ పారిశ్రామిక ప్రాంతంలో వూల్ ఫినిషింగ్ ప్లాంట్ ఏర్పాటుకు తగినట్టి ప్రదేశం 2500 చ. గ. నుండి 5000 చ.గ. వరకుగల స్థలం లేక అదే వైశాల్యంలో ఈమధ్య కట్టబడిన గోదాముతో చుట్టూ ఖాళీ జాగావుండి నల్లా, లైటు వసతి కలిగియుండవలెను. నిబంధనలు, షరతులతో దిగువ సంతకం చేసిన వారికి రిజిష్టర్డు పోస్టుద్వారా 31-10-63 లోపు దరఖాస్తులు అందజేయవలెను.

డిప్యూటీ రిజిస్ట్రార్ స్పెషల్
హైదరాబాద్ వూల్ ఇండస్ట్రియల్
సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
బి-1-207, చిరాగ్‌అలీ లేన్, హైదరాబాద్

భారత ప్రభుత్వము

ప్రీమియం ప్రైజ్ బాండ్లు 1963

పండుగ రోజులకు చక్కని బహుమతి

1963 డిసెంబరు 31 వరకూ మాత్రమే విక్రయించబడును.

వాటిని ఇప్పుడు మీరు కొంటే మీ అదృష్టముకొలదీ వచ్చే సంవత్సరం మీకు ఆకర్షణీయమైన బహుమతి లభించవచ్చును

ఇతర వివరాలు ఈ క్రింది చోట్ల లభిస్తాయి :—

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని కార్యాలయాలు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు
మరియు వాటి సబ్సిడియరీ బ్యాంకులు
అన్ని హెడ్ పోస్టాఫీసులు మరియు
డిపార్ట్‌మెంటుకు చెందిన సబ్ పోస్టాఫీసులు

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA 63/310

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

టెండర్ నోటీసు

ఇంతకుపూర్వము అక్టోబరు 10 మరియు 15, 1963 మధ్యలో పత్రికలలో వెలువడిన టెండరు నోటీసు రద్దుపరుస్తూ దిగువ నుదహరించబడిన పనులకొరకు (పోచంపాడ్ ప్రాజెక్టు ఆర్మూర్ తాలూకా నిజామాబాద్ జిల్లా ఆం. ప్ర. రిజిష్టరుచేయబడిన కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన సంస్థలనుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు యొక్క అంచనా	అర్నెస్టు డబ్బు బ్రెజరీ చలాను రూపంలో	టెండరుపత్రం విలువ సేల్సు టాక్సులో సహా (తిరిగి ఇవ్వబడనిది,)	పని పూర్తి చేయు కాల పరిమితి.	టెండర్లు తీసుకొను టకుచివరి తేదీ, 3-30 గం. పగలు
1.	గోదావరి దక్షిణ కాలవ త్రవ్వటము మైలు నం॥ 1 గొలుసు 11-00 నుండి 22 మరియు గొ॥ 23 నుండి 25.30 వరకు.	2,65,000	6630	టెండరు పత్రము (వ ప్లాన్) పేజీ 1 కి రు. 1-00 చొ॥	ఒక సంవత్సరము	18 నవంబరు 1963
2.	-డిటో- గొ॥ 25.30 నుండి 29.40 మరియు గొ॥ 31.40 నుండి 52.80 వరకు.	2,45,000	6130	డిటో	డిటో	డిటో
3.	-డిటో- మైలు నం॥ 2 గొ॥ 52.80 నుండి గొ॥ 79.20 వరకు.	2,55,000	6400	డిటో	డిటో	డిటో
4.	-డిటో- గొ॥ 79.20 నుండి గొ॥ 85.80 వరకు.	2,24,000	5600	డిటో	డిటో	డిటో
5.	-డిటో- గొ॥ 85.80 నుండి గొ॥ 105.60 వరకు	2,61,000	6530	డిటో	డిటో	డిటో
6.	-డిటో- మైలు నం. 3 గొ॥ 105.60 నుండి గొ॥ 113.30 వరకు	2,14,800	5370	డిటో	డిటో	డిటో
7.	-డిటో- గొ॥ 113.30 నుండి గొ॥ 123.20 వరకు	2,32,400	5810	డిటో	డిటో	డిటో
8.	-డిటో- గొ॥ 123.20 నుండి గొ॥ 129.80 వరకు	2,39,700	6000	డిటో	డిటో	డిటో
9.	-డిటో- గొ॥ 129.80 నుండి గొ॥ 137.50 వరకు	3,53,700	6350	డిటో	డిటో	డిటో

1. టెండరు ఎల్. ఎస్. పద్ధతిన ఉండును.
2. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. గోదావరి వ్యాలీ సర్కిల్, కాషానెఖమర్, ఆజంజాహిరోడ్, కాచిగూడ హైద్రాబాద్ (ఆం. ప.) గారిచే ఆయా పనులకు యెదురుగా చూపబడిన తేదీలలో తీసుకొనబడును. మరియు అదేరోజు పగలు 3-30 గంటలకు తెరువబడును.
3. టెండరు ప్రతులు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. గోదావరి వ్యాలీ సర్కిల్ ఆఫీసులో దరఖాస్తు పెట్టినచో నవంబరు 12వ తేదీ 1963 నుండి ఆఫీసువేళలలో పొందవచ్చును. అట్టి దరఖాస్తులు 8 నవంబరు 1963 వరకు మాత్రమే స్వీకరించబడును.

పై పనుల గురించి అవసరమగు ఇతర విషయములు దిగువ సంతకం చేసినవారి ఆఫీసునుండి పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
గోదావరి వ్యాలీ సర్కిల్
హైదరాబాదు - (ఆం. ప్ర)

10 వ సంయుక్త వారం

రావల్ ఫిల్మ్స్:

దిల్ హీతో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సవితాఛటర్జీ.

జమ్‌ఖుద్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడు
ప్రతిరోజు రెండు ఆటలు:
ఆటలు: 10-30, 2-00
విజయాస్:

మాయా బజార్

తెలుగు

రాహత్ మహల్
ముషీరాబాద్, హైదరాబాద్.

8 వ సంయుక్త వారం!
రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి:

లక్షాధికారి

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి.

సాగర్ హైద్రాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30.
మరియు లక్ష్మి- వరంగల్ — మోహన్- నిజామాబాద్
—వాడి విడుదల.

చిన్నారా!
మహాభారత చేతిహాసంలోని రసవత్తర ఘట్టము విరాట పర్వము!
ఆనాడు మహాకవి తిక్కన ఈ పద్యాన్ని నవరసభరితంగా చిత్రించాడు!
ఈనాడు రాజ్యం పిచ్చిన్ వారు... అంతులేని దనస్యయింతో, భారీవిత్తున, తెలుగు దేశంలోని వివిధ రంగాలను ... కారులతో యీ చిత్రాన్ని నర్తనశాల.



రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని మరో ఘట్టం

బసంత్ అంజలి శ్రీరామా
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

దసరా సందర్భమున ప్రత్యేక ఉదయపు ఆటలు:
బసంత్: 27 మరియు 28 అక్టోబర్
అంజలి: 25 మరియు 28 అక్టోబర్

—నవయుగ విడుదల.

రేపు ఉ॥ 11-30 కు గొప్ప విడుదల
పవిత్రమైన ప్రణయగాథా చిత్రం.
వెండి తెరపైచూచి ఆనందించండి.
రాహుల్ థియేటర్స్ (ఇండియా) సమర్పించు:

మేరె మహబూబ్

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: హెచ్. ఎస్. రావల్ — సంగీతం: నౌషాద్ — పాటలు: షకీల్

* అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, సాధన, నిమ్మి, ప్రాణ్, అమిత, జానీవాకర్.



దిల్ షాద్-హైద్రాబాద్ — మినర్వా-సికింద్రాబాద్
అక్టోబర్ 25 నుండి 28 వరకు 4 ఆటలు: 11-30, 3-00, 6-30, 9-45 గం.
అక్టోబర్ 25 నుండి 27 వరకు 4 ఆటలు: 12-00, 3-15, 6-30, 9-30 గం.

దిల్ షాద్ లో స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు.

అడ్వాన్సు బుకింగ్:
దిల్ షాద్‌లో: ఉ॥ 10 నుండి 4 గం॥ వరకు. | మినర్వాలో: ఆటల సమయమున
మరియు సాదియా-బౌరంగాబాద్. రమేష్-నిజామాబాద్
—: దిల్ షాద్ విడుదల :—

మేయర్ పాత్రపై కుముదినీదేవి వివరణ

హైద్రాబాదు, అక్టో 23

కార్పొరేషన్ కార్యకలాపాలను నిర్వహించడం, ప్రజాస్వామిక పద్ధతిన అత్యున్నత స్థాయిన ప్రమాణాలు, ప్రతిష్ఠలు నెలకొల్పడం, పౌరులను సక్రమ మార్గంలో నడిపించడం మేయరు నిర్వహించవలసిన పాత్రఅనీ హైద్రాబాదు ప్రథమమహిళా మేయరు శ్రీమతి కుముదినీదేవి గతసాయంత్రం హైద్రాబాద్ ఆకాశవాణి ద్వారా తమ అనుభవాలను తెలియచేశారు.

తాను మేయరు పదవిలో ఉండగా జంటనగరాల ప్రజలు ఒసంగిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తన తర్వాత వచ్చిన మేయరుకు కూడా అలాగే సహకారం ఇవ్వాలని శ్రీమతి కుముదినీదేవి కోరారు.



ప్రభాత్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్.
2-45, 6-00, 9-30 | 6-00, 9-30

అదనపు ఆకర్షణ:
ఎన్నడూ కనివినీ ఎరుగని ఫిల్మ్ స్టార్ ఉత్సవం
ప్రత్యేక కార్యక్రమంతో
అశోక్- హైద్రాబాద్
సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను, లలితాపావర్, ప్రాణ్.

ఆటలు: 3-00, 6-15, 9-30
మరియు
శారద- నాందేడ్
తదుపరి మార్పు:
చంద్రకాంత్- రాయ్‌చూర్
—రమేష్ ఫిల్మ్స్ విడుదల

15 వ సంయుక్త వారం



ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
పునర్జన్మ
నర్తనశాల మనోజ్ఞాలు మీ కళ్ళ ముందు నర్తించు

దీపక్- హైద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.

నిజామాబాద్ వార్తలు

[గోలకొండ పత్రిక విలేఖరి]

నిజామాబాద్, అక్టో 23

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 30వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లల ప్రత్యేక వార్డు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. ఈ సభకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరాం ప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. యీ భవనానికి దాదాపు 20 వేల రూపాయలు వ్యయమగుననీ అంచనా వేయబడినది.

రాజకీయ మహిళా మహా సభ

ఇక్కడ రాజకీయ మహిళా మహా సభ జరుపుటకు భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. సభకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవము చేస్తారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షతవహిస్తారు. ఈ సభలో జిల్లాలోని నలుమూలల నుంచి మహిళా ప్రతినిధులు పాల్గొంటారు.

కల్యాపూర్‌లో హత్య

బోధన్ తాలూకాలోని కల్యాపూర్ గ్రామంలో సున్నం హన్మంతును ఈ నెల 15వ తేదీన హత్యచేసి శవాన్ని మూలకాడ దగ్గర విడిచిపెట్టారని తెల్సినది. గ్రామ పోలీసు పటేలు ఇట్టిసంగతి తెల్సుకొని బోధన్ రూరల్ పోలీసు స్టేషన్‌కు తెలియపర్చినారు.

లారీ క్లీనర్ దుర్మరణం

కామారెడ్డి తాలూకాలోని గొల్లపల్లి గ్రామంలో ఈ నెల 15వ తేదీన లారి నిలబడి ఉండగా క్లీనర్ ముందు ప్రదేశంలో నిద్రపోయినాడు. ఇట్టి విషయం డ్రైవరుకు తెలియదు. లారీలో సరుకు నింపిన తదుపరి లారి స్టార్టు చేయుటకు ముందు నెట్టినారు ఆ లారి క్లీనర్ మీదుగా వెళ్ళినది. క్లీనర్ చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్ళగా గంట తదుపరి అసువులు కోల్పోయినాడని తెలుస్తున్నది.

రెవెన్యూ అసిస్టెంట్ కొండల్ రెడ్డి హత్యాన్మరణం

శ్రీ కొండల్ రెడ్డి (రెవెన్యూ అసిస్టెంట్) గుండె జబ్బుతో ఈ నెల 15వ తేదీన హఠాత్తుగా మరణించారు. ఈ జిల్లా కలెక్టరు కార్యాలయంలో పని చేయుచున్నారు. సాయంత్రం కలెక్టరు అధ్యక్షతన సిబ్బంది సమావేశమై 2 నిమిషములు మౌనము వహించినారు.

....—....

న్యూయార్కులో అంతర్జాతీయ విద్యాసంస్థ భవనం

న్యూయార్కు, అక్టో 23

ఇక్కడ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయపు ప్లాజా (ఖాళీస్థలం)లో నిర్మాణం కాబోయే అంతర్జాతీయ విద్యాసంస్థ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్) భవనానికి జరిగే శంకుస్థాపనోత్సవములో పాల్గొనేవారిలో భారత పాకిస్తాన్ గ్రాడ్యుయేటు విద్యార్థులు ఉన్నారు. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ ఈ ఉత్సవంలో ముఖ్యఉపన్యాసకులు.

అమెరికాకు నూటికిపైగా విదేశాలకు మధ్య జరిగే విద్యావినిమయ కార్యక్రమాలను ఈ సంస్థ నిర్వహిస్తున్నది. ఈకొత్త భవన నిర్మాణము 1964 వసంతఋతువునాటికి పూర్తి కావలసి ఉన్నది. ప్రపంచం అన్ని ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు, పండితులకు, ఈ భవనం కేంద్రంగానూ విద్యావినిమయకార్యక్రమానికి సంబంధించిన సమస్త విషయాలలో సమాచారము అందజేసే కేంద్రముగానూ ఉపయోగపడుతుంది.

ఈ భవనం శంకుస్థాపనోత్సవములో పాల్గొనే విద్యార్థులు ఈ సంస్థ ఇస్తున్న గ్రాంట్లతో చదివేవారే.

ఇంకా ఈ శంకుస్థాపనోత్సవములో దూరప్రాచ్యం, ఆఫ్రికా, లాటిన్, అమెరికా దేశాల విద్యార్థులు, ఐరోపాకు చెందిన పారిశ్రామిక డిజైనరు, ప్రొఫెసరు ఒకరు, ఏర్పోపాలో చదివి వచ్చిన ఇద్దరు అమెరికన్ విద్యార్థులు పాల్గొంటున్నారు.

లాంఛనప్రాయంగా జరిగే ఈ ఉత్సవంలో అంతర్జాతీయ విద్యాసంస్థ నిర్వహిస్తున్న విద్యావినిమయ కార్యక్రమపరంగా చదువులు సాగిస్తున్న ఈ విద్యార్థులు పాల్గొనటం ఈ కార్యక్రమము విశిష్టతను చాటుతున్నదని ఈ సంస్థ ప్రసిడెంటు కెనెత్ హాలెండు చెప్పారు.

అమెరికాలోని 86 ధర్మసంస్థలు (ఫౌండేషనులు) వ్యాపార సంస్థలు వ్యక్తులనుంచి ఈ భవన నిర్మాణానికి విరాళాలు లభించినవి.

భవన నిర్మాణానికి వచ్చిన విరాళాల మొత్తం 36,00,000 డాలర్లు. భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు 45 లక్షల డాలర్లు. విద్యావినిమయ కార్యక్రమములో ఆసక్తిగలవారినుంచి ఈ

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత సంవత్సరాలలో ఆసియా, ఆఫ్రికాలలోని దేశాలకు సమితిలో సభ్యత్వం లభించింది. భారత దేశ వాణితో ఆ దేశాలవాణి ఐక్యం కావడంతో ఉద్యమం మరింత బలపడింది.

ఐక్యరాజ్య సమితి వివిధ కార్యకలాపాలలో భారతదేశం వహించిన ప్రముఖపాత్ర సవివరంగా సమితి పత్రాలు నిరూపిస్తున్నాయి. సమితి అనుబంధ సంస్థలలోనే గాక, వివిధ సంఘాలలోనూ, ఉప సంఘాలలోనూ, యిష్టాగోష్ఠి చర్చలలోనూ, సంప్రతింపులలోనూ, ముఖ్య విషయాలపై తీర్మానాలు రూపొందించడంలోనూ, భారతదేశం ప్రశంసనీయంగా కృషిచేసింది.

జాతి విచక్షణా నిర్మూలనకు భారతదేశం మార్గదర్శకత్వం వహించింది. 1946లో సమితి జనరలు అసెంబ్లీ తొలి సమావేశంలోనే, దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ సమస్యను భారతదేశమే వెలుగులోకి తెచ్చింది. అనంతర చర్చ తర్వాత సమితి ఆ తీర్మానాన్ని ఆమోదించింది.

దక్షిణాఫ్రికా జాతి వెలి విధానాలను సర్వసభ్య సమావేశంలో చర్చకు తీసుకు వచ్చేందుకు భారతదేశం చొరవ తీసుకుని కృషిచేసింది. తదాదిగా, యీ అంశం చర్చకు వచ్చినప్పుడల్లా సమితిలో సభ్య దేశాలన్నీ దక్షిణాఫ్రికా జాతి వెలి విధానాలను గర్హిస్తూ వచ్చాయి.

మానవ హక్కులసంఘం ఏర్పడినది లగాయితు భారతదేశం అందులో సభ్యత్వం కలిగివుంది. మానవహక్కుల ప్రకటననూ, యితర ప్రణాళికలనూ రూపొందించడంలో భారతదేశం ప్రముఖపాత్ర వహించింది. 1948 లో ఏర్పడిన పరాధీన రాజ్యాల సమాచార సంఘంలో భారతదేశానికి 12 సంవత్సరాలుగా సభ్యత్వం వుంది.

సమితి సమావేశాలలో నిబంధనావళి విషయంలోనేమి, యితర అంశాలపై చర్చలలోనేమి భారత దేశము నిర్మాణాత్మకమైన కృషి సాగిస్తూ వుంది.

యునైటెడ్ నేషన్సు ద్వారా అంతర్జాతీయ ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం ముఖ్యమని భారత దేశము వాదిస్తూ వచ్చింది.

ఆర్థిక, సాంఘిక సమితి స్థాపనకు దోహదం చేసి, అప్పటినుంచి అందులో సభ్యత్వం గల దేశాలలో భారతదేశం ఒకటి.

యునైటెడ్ నేషన్సు లక్ష్యమైన శాంతిరక్షణకృషికి భారతదేశం సర్వదా గట్టి పద్ధతు యిస్తూ వుంది. ఇందుకు భారత దేశం పూర్తి సహాయ సహకారాలనూ అందజేస్తూ వచ్చింది.

గాజాలోని యునైటెడ్ నేషన్సు అత్యవసర దళంలో భారత సాయుధ బలాలు ప్రధాన భాగం. మధ్యప్రాచ్యములో యుద్ధ జ్వాలలు రేగకుండా భారతదళాలు యెంతో తోడ్పడ్డాయి. 1958లో లెబనాన్‌లో క్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పుడు కూడా సమితి ప్రధాన కార్యదర్శి భారత సాయుధ బలాల సహాయాన్ని అర్థించారు. భారతదేశం అందుకు సమ్మతించి సాయుధ బలాలను పంపింది.

1961 ఫిబ్రవరి- మార్చి నెలలో కాంగోలో సమితి జోక్యం కలిగించుకుని సంక్షోభాన్ని నివారించడానికి కృషిచేస్తున్న తరుణంలో సమితి పిలుపు నందుకుని భారతదేశం సాయుధ దళ బ్రిగేడు నొకదానిని పంపింది. కాంగో నుంచి కటాంగా వీడి వేరయి పోయే ప్రమాదాన్ని నివారించి, కాంగో ఐక్యతనూ, ప్రాదేశిక సమగ్రతనూ పరిరక్షించడంలో భారత సాయుధ దళాలు యెంతగానో తోడ్పడ్డాయని సమితి ప్రధాన కార్యదర్శి ప్రశంసించారు. కాంగో రిపబ్లిక్ ప్రభుత్వము కూడా భారత దళాల సేవను కొనియాడారు.

యునైటెడ్ నేషన్సు సంస్థ సమావేశాలలో నిరాయుధీకరణ సమస్యపై భారతదేశం ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చింది. భారతదేశం చొరవతీసుకుని కృషిచేసిన ఫలితంగా అణ్వస్త్ర పాటవ పరీక్షలను తాత్కాలికంగా నిలుపు చేయాలన్న ప్రతిపాదన తొలిసారిగా 1955 లో చర్చకు వచ్చింది. అప్పటి నుంచి భారత దేశం అణ్వస్త్ర పరీక్షల నిషేధపుటొప్పందం కుదర్చడానికి ఎనలేని కృషి చేస్తూ వచ్చింది. 18 రాజ్యాల నిరాయుధీకరణ సంఘంలో భారతదేశానికికూడా సభ్యత్వంవుంది.

సంస్థ అదనపు నిధులను సేకరిస్తున్నదని శ్రీ హాలెండు చెప్పారు.

"అంతర్జాతీయ సద్భావసాధనకు తోడ్పడే విద్యా, సాంస్కృతిక వినిమయ కార్యక్రమాల పటిష్ఠతకు ఈ కేంద్రం బాగా తోడ్పడగలదు. సద్భావసాధనకు ఉపకరించే ఈ ఉత్తమ కార్యానికి అమెరికన్ వాణిజ్యరంగం, ధర్మ సంస్థలు, వ్యక్తుల నుంచి తోడ్పాటు లభిస్తున్నది" అన్నారాయన.

రేపు సా॥ 2-45 గం॥ గొప్ప విడుదల
జయంతి పిక్చర్స్:

శ్రీ కృష్ణార్జున యుద్ధం

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి
సంగీతం: పెండ్యాల
తా: ఎన్. టి. రామారావు, నాగేశ్వరావు, బి. ఎస్. సరోజ, గుమ్మడి, రేలంగి.

లిబర్టీ- బషీర్‌బాగ్, హైద్రాబాద్.
ఆటలు: 2-45, 6-15, 9-30.

దసరాకు నూతన ఆకర్షణీయ దుస్తులు
100% టెరిలెన్ షర్ట్స్ మరియు బుష్‌షర్ట్స్
పిల్లలకు అధునాతన నమూనాల దుస్తులు
పంజాబి సూట్స్, హోసరీలు, డ్రాపరీ,
Stylo DRESSES
కోఠి, బస్‌స్టాండ్, సుల్తాన్‌బజార్.
మా ధరలు చాలా సరసమైనవి
ఒక పర్యాయం దయచేసిన మీకే తెలియును.
A. A.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
టెండర్ నోటీసు
తేది: 21-10-1963

ట్రాన్స్‌పోర్టింగ్ కంపెనీలు మరియు కార్టింగ్ ఏజంట్ల నుండి సీల్డు టెండర్లు 30-10-1963 సా॥ 3-0 గం॥ వరకు కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సంతకం చేసినవారికి అందజేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం॥ తెరువబడును.

టెండర్లు పరిశుభ్రంగా అర్థమయ్యేటట్లు వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బద్ధుడు కాడు. టెండర్ షెడ్యూల్‌ను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ట్రెజరీశాఖ నుండి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	పరిమాణం	2 1/2 % డిపాజిట్	పూర్తి చేయవలసిన గడువు
1.	హైద్రాబాద్ రైల్వే స్టేషన్ దారుషఫా మున్సిపల్ స్టోర్స్‌కు సిమెంటు తీసుకొని పోవుట.	1000 టన్నులు	500/-	3 నెలలు

రాయ్ షంషీర్ బహదూర్
(సిటీ ఇంజనీర్)
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

నగరంలో ఇప్పుడు
హైద్రాబాద్ పౌరుల సంభ్రమాశ్చర్య చకితులజేయుటకు

కమల 3 రింగ్ సర్కస్



అత్యద్భుత సాహసకృత్యములు అద్భుత ఆకర్షణ
హైద్రాబాద్ నగరంలో ఇంతకు ముందెన్నడు ప్రదర్శించని అపురూపమైన కృత్యములు.
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్—హైద్రాబాద్.
ప్రారంభం తేదికై వేచివుండండి.

దసరాకు గొప్ప ఆకర్షణ
రేపు సాయంత్రం 2-30 గం: గొప్ప విడుదల
వినోదమయ సంగీతం ఉల్లేఖజవరచు సాహసకృత్యములతో ప్రేక్షకుల తన్మయులజేయు చిత్రం
విఠల్ ప్రొడక్షన్స్

మదనకామరాజు కథ

(తెలుగు)

దర్శకత్వం: విఠలాచారి. — సంగీతం: రాజన్ అండ్ నాగేందర్.

తా: కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల, హరనాథరాజు, సత్యనారాయణ, అనూరాధ, మీనాకుమారి, రాజశ్రీ, జయంతి.



మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30. | పూర్ణా పిక్చర్స్ విడుదల.

రేపు మధ్యాహ్నం 12-30 గంటలకు గొప్ప విడుదల
నలుగురు ప్రతిభావంతుల ప్రజ్ఞావిశేషముల చిత్రించిన గాథ.
ఉత్తమ వినోదాన్ని చూచి తీరండి.
ఫిల్మ్స్ అండ్ టెలివిషన్ (62)

* ఉస్తాదోంకే ఉస్తాద *

తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీల, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.

దర్శకత్వం: బ్రిజ్. — సంగీతం: రవి.

ఒకే పర్యాయం: ప్యాలెస్ హైద్రాబాద్ — అలంకార్ సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది, 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
మరియు సింధ్— లాహూర్
—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad, A. P.